జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి - 07 | సంచిక 328 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 30, అక్టోబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

రంగులు మారుతున్న రాజకీయాలు !

అధికార దాహమే అవినీతిమయం చేస్తుంది

పార్టీలు మారితే కఠినంగా శిక్షించే చట్టం రావాలి

అవినీతి సొమ్మును కాపాడుకోవడం కోసమే పార్టీలు మారుతున్నారు

నమ్మిన పార్టీల కోసం కష్టపడ్డోని బాధలు కాటికి చేరుస్తున్నాయి

అవకాశవాద రాజకీయాలు అంతరించిపోవాలి

ప్రభుత్వ వ్యవస్థలు రాజకీయ రొంపిలో మునుగుతున్నాయి

రాజకీయ విలువలను కాపాడగలిగేది భారత రాజ్యాంగం ఒక్కటే

ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ నేతలను చితగ్గొడుతున్నారు

ప్రభుత్వ వ్యవస్థలలో పెరిగిపోతున్న రాజకీయ జోక్యం

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సైతం శాసిస్తున్న రాజకీయ నేతలు

డాక్టర్ బరిగెల శివ

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

రాజకీయాల్లో విలువల కంటే అధికారానికి, ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యం పెరుగుతోందని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు. అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం పార్టీలు మారుతున్న నాయకుల తీరు ప్రజాస్వామ్యానికి విఘాతంగా మారుతోందని అన్నారు. ఏళ్ల తరబడి జెండాలు మోసి, నాయకుల విజయాల కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులకు స్వాగతం పలుకుతూ పాత కార్యకర్తలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న నేతల రాజకీయ ప్రస్థానంపై ప్రజలకు స్పష్టత ఉండాలని సూచించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో ప్రజల తీర్పు, ప్రజాప్రతినిధుల బాధ్యతలకు ప్రాధాన్యం కల్పించేలా చట్టపరమైన సంస్కరణలు అవసరమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ జోక్యం పెరిగితే పాలనా స్వతంత్రత దెబ్బతింటుందని హెచ్చరించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విధుల్లో రాజకీయ ఒత్తిళ్లు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. రాజకీయ వ్యవస్థకు, ప్రభుత్వ పరిపాలనకు మధ్య స్పష్టమైన హద్దులు ఉండాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలు సాగాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

చరిత్రను చదివేవారు ఎందరో.. తమకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకునేవారు కొందరే!

సామాన్య స్థాయి నుంచి అంతర్జాతీయ గుర్తింపు వరకు.. 17 ఏళ్ల వ్యాపార ప్రస్థానంలో ఎస్.ఎస్. రాజు విజయగాథ

రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జన్మదినం సందర్భంగా జై భీమ్ ప్రత్యేక కథనం : డాక్టర్, బరిగెల శివ

4

21 రోజులుగా పోరాటం చేస్తున్న ఎఫ్ ఎం జి విద్యార్థులకు న్యాయం చేయాలి!

ఆరోగ్యశాఖ మంత్రి, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన డా. బరిగెల శివ

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ.. న్యాయం జరిగే వరకు పోరాటం!

6

బల్దియాలో ముగియని ఆర్‌ఐల పాతుకుపోవడం!

మూడేళ్ల నిబంధనలకు తిలోదకాలా?

క్రిమినల్, సివిల్, ఏసీబీ కేసులున్నా కొనసాగింపుపై ప్రశ్నలు!

ఆ ఇద్దరు ఆర్‌ఐలను ఇంకా కొనసాగిస్తున్నదెవరు?

వెనుక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు?

ఒకే స్థానంలో ఇంకా ఎన్నేళ్లు కొనసాగుతారు?

2

ఐఎస్ఎమ్ 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయండి

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026" కర్టెన్ రైజర్‌లో మంత్రి శ్రీధర్ బాబు

2

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా లక్షిత వర్గాలకే వినియోగించాలి

అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు.. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దిశానిర్దేశం

వివరాలు 6లో

బరాబర్ వేధిస్తాం!

మాకు అధికారం ఉన్నదే అక్రమాలను పెంచి పోషించడానికి!

నిజాయితీగా మాట్లాడితే క్రిమినల్ కేసులు పెట్టిస్తాం!

జాగ్రత్త.. మా తప్పులను ఎవరు ప్రశ్నించొద్దు!

పోరాటం చేస్తున్న విద్యార్థులను కచ్చితంగా అణగదొక్కుతాం!

మీ దిక్కున్న చోట చెప్పుకోండి.. మా అధికార బలం ముందు మీ గొంతు వినిపించదు!

అధికార హోదాలో విద్యార్థుల జీవితాలను నాశనం చేయడమే మా బాధ్యతా?

విశ్వవిద్యాలయంలో నిజాయితీపరులను ఉండనివ్వం!

పిహెచ్డి సీట్ల కోసం సంతకాలు పెట్టింది మేమే, ఇప్పుడు వద్దంటున్నది కూడా మేమే

పీహెచ్‌డీ విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేసే వరకు నిద్రపోము.

చిట్టీలు నడుపుతాం.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటాము.

సమస్యలను సృష్టించేది మేమే.. జటిలం చేసేది మేమే.. అణిచివేసేది కూడా మేమే

అధికార హోదాలో మాకు అన్ని ప్రభుత్వ శాఖల సహకారం ఉందనే ధీమా

అక్రమాలను ప్రశ్నిస్తే క్రిమినల్ కేసులు : న్యాయం కోరితే వేధింపులు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

బల్దియాలో ముగియని ఆర్ఐల పాతుకుపోవడం!

మూడేళ్ల నిబంధనలకు తిలోదకాలా?
క్రిమినల్, సివిల్, ఏసీబీ కేసులున్నా కొనసాగింపుపై ప్రశ్నలు!
ఆ ఇద్దరు ఆర్ఐలను ఇంకా కొనసాగిస్తున్నదెవరు?
వెనుక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు?
ఒకే స్థానంలో ఇంకా ఎన్నేళ్లు కొనసాగుతారు?

వరంగల్, 29 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)

వరంగల్ మహానగర పాలక సంస్థలో కొంతమంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) ఒకే స్థానంలో దీర్ఘకాలంగా కొనసాగుతుండటంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగుల బదిలీలు, స్థాన మార్పులకు సంబంధించి అమల్లో ఉన్న మూడేళ్ల నిబంధనలను పక్కనపెట్టి వారిని అదే స్థానాల్లో కొనసాగిస్తున్నారా? నిబంధనలు అందరికీ ఒకే విధంగా వర్తిస్తున్నాయా? అనే అంశాలు చర్చనీయాంశంగా మారాయి.ముఖ్యంగా ఇద్దరు ఆర్ఐలపై క్రిమినల్, సివిల్ కేసులు, ఏసీబీ దాడులకు సంబంధించిన వ్యవహారాలు ఉన్నప్పటికీ వారు అదే బాధ్యతల్లో కొనసాగుతున్నారనే సమాచారం నేపథ్యంలో సంబంధిత అధికారుల నిర్ణయాలపై స్పష్టత అవసరమవుతోంది. ఆయా కేసుల ప్రస్తుత స్థితి ఏమిటి? శాఖాపరమైన విచారణలు జరిగాయా? బదిలీల విషయంలో ఏ నిబంధనలు వర్తిస్తాయి? వారిని కొనసాగించడానికి పరిపాలనాపరమైన కారణాలేమిటి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది.

ఆ ఇద్దరు ఆర్ఐలను కొనసాగిస్తున్నదెవరు?

సాధారణంగా ఉద్యోగుల స్థాన మార్పులు పరిపాలనా అవసరాలు, వర్తించే బదిలీ నిబంధనలు, శాఖాపరమైన మార్గదర్శకాల ఆధారంగా జరగాలి. అలాంటప్పుడు కొంతమంది ఉద్యోగులు మాత్రమే ఒకే స్థానంలో దీర్ఘకాలంగా కొనసాగుతుంటే, అందుకు సంబంధించిన కారణాలను వెల్లడించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంటుంది.కేసులు ఉన్నాయనే కారణంతోనే ఎవరినీ దోషులుగా నిర్ధారించలేం. అయితే కేసులకు సంబంధించిన వివరాలు, శాఖాపరమైన చర్యలు, బాధ్యతల కొనసాగింపుపై తీసుకున్న నిర్ణయాలను పరిశీలించడం అవసరం. ఇద్దరి ఆర్ఐల విషయంలోనూ ఇదే విధమైన పారదర్శకత పాటిస్తున్నారా? వారిని అదే స్థానాల్లో కొనసాగించడానికి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర పరిశీలన జరగాలి.

ఇంకా ఎన్నేళ్లు అదే స్థానంలో?

మరో ఇద్దరు ఆర్ఐలు కూడా ఇంకా ఎంతకాలం అదే స్థానాల్లో కొనసాగుతారు? మూడేళ్ల నిబంధన వారికి వర్తిస్తుందా? వర్తిస్తే స్థాన మార్పులు ఎందుకు జరగడం లేదు? ఈ ప్రశ్నలకు బల్దియా ఉన్నతాధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలి. ఉద్యోగులందరికీ ఒకే విధమైన ప్రమాణాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారంపై సంబంధిత బదిలీ నిబంధనలు, అధికారిక ఉత్తర్వులు, కేసుల పూర్తి వివరాలు, శాఖాపరమైన చర్యల స్థితిగతులను తదుపరి సంచికలో మరిన్ని వివరాలతో కథనం ప్రచురించనున్నాం. బల్దియాలో ఆర్ఐల కొనసాగింపు వెనుక అసలు కారణాలేమిటి? నిబంధనల అమలులో ఎవరి నిర్ణయాలు కీలకంగా మారుతున్నాయి? అధికారుల వివరణతో వాస్తవాలను వెలికితీసే ప్రయత్నం కొనసాగుతుంది. – జై భీమ్ అధికార ప్రతినిధి హన్మకొండ శ్రీకాంత్.

ఐఎస్ఎమ్ 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయండి

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026" కర్టెన్ రైజర్ లో మంత్రి శ్రీధర్ బాబు

ఢిల్లీ అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఫ్యాబ్ ఇండస్ట్రీ, చిప్ డిజైన్ విభాగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా ఎదిగేందుకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర డిఫెన్స్ ఎగుమతులు గతంతో పోలిస్తే 103 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 2030 నాటికి 5 గిగావాట్లకు చేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే సంకల్పంతోనే గతేడాది "తెలంగాణ రైజింగ్" విజన్ కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అమలు చేస్తున్న విధానాలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులకున్న అనుకూలతలను వివరించి పారిశ్రామికవేత్తలను "రైజింగ్ తెలంగాణ" విజన్ లో భాగస్వామ్యం చేసేందుకే ఢిల్లీలో "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ 2.0 లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

రంగులు మారుతున్న రాజకీయాలు

అధికార దాహమే అవినీతిమయం చేస్తుంది
పార్టీలు మారితే కఠినంగా శిక్షించే చట్టం రావాలి
అవినీతి సొమ్మును కాపాడుకోవడం కోసమే పార్టీలు మారుతున్నారు
నమ్మిన పార్టీల కోసం కష్టపడ్డోని బాధలు కాటికి చేరుస్తున్నాయి
అవకాశవాద రాజకీయాలు అంతరించిపోవాలి
ప్రభుత్వ వ్యవస్థలు రాజకీయ రొంపిలో మునుగుతున్నాయి
రాజకీయ విలువలను కాపాడగలిగేది భారత రాజ్యాంగం ఒక్కటే
ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ నేతలను చితగ్గొడుతున్నారు
ప్రభుత్వ వ్యవస్థలలో పెరిగిపోతున్న రాజకీయ జోక్యం
ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సైతం శాసిస్తున్న రాజకీయ నేతలు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రాజకీయ పార్టీలది ఉనికి లేకుండా పోవడడానికి ప్రధాన కారణం రాజకీయ నాయకులు పార్టీలు మారడమేనని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. అవినీతిపరంగా ఆస్తులు సంపాదించుకున్న రాజకీయ నాయకులందరూ అధికారాన్ని అంటిపెట్టుకొని జీవించడం కోసం రాజకీయ పార్టీలు మారడం తద్యంగా మారిపోతున్న నేటి దినాల్లో ఎన్ని అవినీతి అక్రమాలు చేసిన ఎంతటి ప్రజా వ్యతిరేకతను కూడబెట్టుకున్న ఎన్ని క్రిమినల్ కేసుల పాలైన రాజకీయంగా ఎదిగిన నాయకులు పార్టీలు మారుతున్న సందర్భంలో వాళ్లను పార్టీలలోనికి ఆహ్వానిస్తున్న నాయకులు, ప్రధాన నేతలు వాళ్ళ రాజకీయ చరిత్రను కనీసం పరిగణలోనికి తీసుకోకుండా ఆయా పార్టీల లోనికి పార్టీ పిరాయింపుల దారులు చేరిపోతే వాళ్లకు బలం చేకూర్చబడుతుందనే కారణంతో ఎలాంటి రాజకీయ వ్యక్తులైన పార్టీలు మారాల్సిన సందర్భంలో ఒక పార్టీ నుండి మరొక పార్టీలోనికి మారడానికి రాజకీయ నాయకులకు అన్ని విధాల సునాయసమైన మార్గాలు కల్పించబడుతున్నాయన్నారు. అధికారం కోసం పార్టీలు మారుతున్న రాజకీయ నేతలు ప్రజాస్వామ్యంలో వాళ్ల పలుకుబడిని నిలుపుదల చేసుకోవడానికి పడుతున్న తాపత్రయాలు అంతా ఇంతా కాదని తెలుపుతూ రాజకీయపరంగా ఎదిగిన తర్వాత పార్టీలు మారకపోతే అధికారం కోల్పోయిన పార్టీలలో ఉంటూ జీవితాలను కొనసాగించలేమని అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోలేమని భావిస్తున్న ప్రతి రాజకీయ నాయకుడు ఉన్న పాటుగా రాజకీయ పార్టీలు మారుతూ ఊసరవెల్లి రంగులను ప్రదర్శిస్తున్నారని హెచ్చరించారు. జెండాలు పట్టి నాయకులను అధికారంలోనికి తీసుకువచ్చిన ప్రజలను ఉన్న పాటుగా వదిలేసి పార్టీలు మారడం రాజకీయ నాయకులకు కొత్తేమీ కానప్పటికిని ప్రజల బాగోగులను ప్రజల కష్టాలను ప్రజల అవసరాలను తీర్చాల్సిన రాజకీయ నాయకులు ఉన్నపాటుగా పార్టీలు మారుతూ సొంత ప్రజలను విస్మరిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసిన రాజకీయ పార్టీలు మారే నాయకుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుందని మండిపడ్డారు. రాజకీయాలు అంటేనే అబద్ధాలు ఆడుతూ మోసాలు చేస్తూ కుట్రలు కుతంత్రాలకు పన్నుతూ వ్యాపారాలు పెంచుకోవడం ప్రజలను మోసగించడం లాంటివి చేస్తున్నప్పటికిని ఎన్నికలు అనగానే ప్రజలపై ఒక్కసారిగా ప్రేమను రాగాలను కనపరుస్తూ ఎన్నికల్లో గెలుపొందే వరకు ప్రజలే దేవుళ్ళుగా భావించి ప్రతి ఓటరు కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటామని ప్రమాణాలు చేయడం రాజకీయ నాయకులకు పూర్తిస్థాయి అలవాటుగా మారిపోయినప్పటికిని ఎన్నికల్లో గెలిచిన మరుక్షణం జాడ పత్తలేకుండా తిరగడం ప్రజలు పట్టించుకోకుండా పోవడం అన్నిటికన్న ముఖ్యంగా ఇతర పార్టీలలోని వ్యాపారస్తులను భూకబ్జాదారులను ఆర్థిక పరంగా ఎదుగున్న వ్యక్తులను ఉన్న పాటుగా పార్టీలలోనికి ఆహ్వానించుకొని వాళ్లతో వ్యాపారాలు చేయడం అనేది నేటి రాజకీయాల్లో కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది అన్నారు. జెండాలు మోసిన కార్యకర్తలు జెండాలు మోసిన నాయకులు రాజకీయ ఎన్నికలు పూర్తయిన మరుక్షణమే సమాజానికి దూరంగా బ్రతకాల్సిన పరిస్థితిలను ఏర్పాటు చేస్తున్న సొంత పార్టీ రాజకీయ నాయకులు పరాయెాన్ని పార్టీలోని నాయకులను అధికార పార్టీలోనికి ఆహ్వానించుకొని పార్టీలో చేర్చుకొని సిగ్గు ఎగ్గు మానం లేకుండా వాళ్లతో కలిసి రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని మోసం చేయడంతో పాటు ఆత్మ గౌరవాన్ని సంపుకొని బతకడం మరీ ముఖ్యంగా రాజ్యాంగ విలువలను పూర్తిగా దిగజారుస్తూ సమాజంలో విలువ లేని రాజకీయాలు చేస్తున్నారన్నది నిజమన్నారు.

పార్టీల కన్నా పైసలకే విలువ..

రాజకీయాల్లో కష్టపడి గెలిచినవాడు ప్రజల పక్షాన నిలబడడానికి వెనకాడబోడని, కష్టపడకుండా గాలిలో గెలిచిన నేతలందరూ డబ్బులు పంచి గెలిచామని దగుల్బాజీ మాటలు మాట్లాడుతూ ప్రజలు మాత్రమే మోసం చేయాలనే ఆలోచన కలిగి ఉండడం భరించరాని నేరం అన్నారు. రాజకీయ విలువల కన్నా పైస సంపాదనకే ప్రాధాన్యతను ఇచ్చే రాజకీయ నాయకులు దేశవ్యాప్తంగా 90 శాతం కలరని వాళ్ళ వల్ల దేశానికి పెద్దగా ఒరిగిందేమీ లేనప్పటికిని అసమర్ధుల చేతిలో అసాంఘిక చేతుల్లో దేశ రాజకీయాలు ఇరుక్కుపోయి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. దేశంలో కొత్త రకాల చట్టాలు మార్పులు సంభవిస్తున్న ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీలు మారుతున్న నేతల పట్ల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్న సందర్భాలు లక్షల్లో కలవని అయినప్పటికీ రాజకీయ పార్టీలు మారుతున్న నేతల పట్ల చట్టసభల్లో గాని అత్యున్నత న్యాయస్థానాల్లో గాని ఏవిధమైనటువంటి అభ్యంతరాలు వెలువడకపోవడం పైగా వాళ్లే అధికార పార్టీలతో కలిసి రాజకీయాల చేయడం వికృతంగా ఉందన్నారు. అసలు కైతే రాజకీయ పార్టీలు మారిన నేతలను ఇతర పార్టీలోనికి ఆహ్వానిస్తున్న నాయకులకు ఏమాత్రం సిగ్గు శరం లేనప్పటికి కష్టపడ్డ కార్యకర్తలను పక్కనపెట్టి పరాయి నాయకులతో పాలనాభివృద్ధి కొనసాగించడం ఎలా సాధ్యమవుతుందో అధికారంలో ఉన్న పాలకులకు ఆమాత్రం అర్థం కాకపోతే ఎలా అంటూ నిలదీశారు. ప్రజల కష్టాల వైపు నిలబడాల్సిన రాజకీయ నాయకులంతా పలుకుబడి వైపు పైస సంపాదన వైపు అక్రమంగా ఆస్తులు సంపాదిస్తున్న వ్యక్తుల వైపు నిలబడడం రాజకీయ దుర్బుద్ధిని ప్రదర్శిస్తున్నట్లుగా ఉందన్నారు. కేవలం పైసల సంపాదన కోసమే రాజకీయాలకు పాల్పడితే ప్రజాసేవను కొనసాగించవలసిన వ్యక్తులు ఎవరంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుత రాజకీయాలనేటివి సామాన్య ప్రజలతో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నాయని అందువల్ల కోట్లాదిమంది సామాన్య ప్రజలు వాళ్ళ ఓట్లు కోల్పోవాల్సి వస్తుందని దాని మూలంగానే రాజకీయ నాయకుడు అనేవాడు ప్రజాసేవను పూర్తిగా మర్చిపోయి పైస సంపాదనకు మారిగారని హెచ్చరించారు.

ప్రభుత్వ వ్యవస్థల్లో రాజకీయ ప్రభావం..

గతంలో ప్రభుత్వ వ్యవస్థలు రాజకీయపరమైన విషయాలకు రాజకీయపరమైనలో పైరవిలకు రాజకీయపరమైన ఒత్తిడిలకు పెద్దగా స్పందించేవారు కారని ఇంకా చెప్పాల్సి వస్తే తలొగ్గే వారు కారని తెలియజేశారు. ప్రస్తుత రాజకీయాలలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని రాజకీయ నాయకులతో నిండిపోతున్నాయని రాజకీయ పైరవీలు ఉంటే కానీ అధికారి అనేవాడు అధికార స్థానంలో కొనసాగే ఆస్కారం లేకుండా పోతుందని అదే సందర్భంలో రాజకీయ నాయకులకు ప్రభుత్వ ఉన్నతాధికారులకు మధ్య అధికార లావాదేవీల సయోధ్యతో పాటు ఆర్థిక లావాదేవీల సయోధ్యలు కుదురుతుండడంతో ఎక్కువగా అక్రమాలకు, అవినీతిలకు పాల్పడుతున్న అధికారులందరూ మంచి మంచి ఉన్నతమైన అధికార పదవులలో కొనసాగుతున్నారని వాటి పుణ్యమంతా పైస సంపాదనకు మరిగిన రాజకీయ నాయకులదేనంటూ హెచ్చరించారు. అవినీతి అక్రమాలతో డబ్బులు సంపాదిస్తున్న అధికారులు వాళ్ళ అధికార పదవులను అడ్డం పెట్టుకొని విపరీతంగా దోచుకుంటుంటే వాళ్లను పసిగట్టి చర్యలు తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న పై అధికారులను రాజకీయ నాయకులు వాళ్ళ రాజకీయ పలుకుబడితో కూడిన ఒత్తిళ్లను ప్రయోగిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను కాపాడడమే కాకుండా అదే స్థానాలలో అధికార పదవుల్లో కొనసాగిస్తూ ప్రజాసేవ పట్ల వాళ్లకి ఉన్న కోపాన్ని బలపరుచుకుంటున్నారని తెలియజేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ రాజకీయ నాయకుల గుప్పిట్లోనికి చేరిపోయాయని వాటిని కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వ వ్యవస్థలు దినావస్థ స్థితిలోనికి నెట్టి వేయబడ్డాయి అన్నారు. రాజకీయాలు వేరు ప్రభుత్వ వ్యవస్థల పరిపాలనలు వేరు అనే భావన అధికార వర్గాలకు తెలిసినప్పుడే స్వతంత్ర వ్యవస్థలుగా పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థలు ప్రజలకు మేలు చేకూర్చగలవని భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు ఆస్తుల సంపాదనే ముఖ్యం రాజకీయ పదవులు ముఖ్యం అనుకునే రాజకీయ నేతలు అందరూ ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేస్తూ ఆర్థిక అభివృద్ధి పొందుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఏదేమైనా రాజకీయ వ్యవస్థలో ప్రజల కోసం పనిచేయాలనే తపన ఏ రాజకీయ నాయకునికి లేకుండా పోతుందని గుర్తు చేశారు. ఇకనైనా రాజకీయ పార్టీలు మారుతున్న నేతలందరూ ఊసరవెల్లి రంగుల కన్నా అధ్వానమైన పద్ధతులను మానుకొని నిజమైన రాజకీయాల అలవాటుపడుతూ నాయకులను నమ్ముకున్న ప్రజలను నాయకునిగా అవకాశం ఇచ్చిన ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోసం మాత్రమే రాజకీయాలు చేయాలని లేని పక్షంలో రాజకీయ సన్యాసం పొందుకొని వ్యాపారాలు చేసుకోవడం మంచిదని హెచ్చరించారు.

తండ్రి బతికుండగా ఆస్తిలో వాటా అడిగే హక్కు కొడుకులకు ఉండదా..?

హైకోర్టు సంచలన తీర్పు..

మధ్యప్రదేశ్ అక్టోబర్ 29(జై భీమ్ న్యూస్)

తండ్రి జీవించి ఉన్నంత కాలం ఆయన అధీనంలో ఉన్న ఆస్తిలో భార్య, కొడుకులు ఎటువంటి వాటాను చట్టబద్ధంగా డిమాండ్ చేయలేరని మధ్యప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. భర్త వద్ద ఉన్న పూర్వీకుల ఆస్తిలో వాటా కోరుతూ ఓ మహిళ, ఆమె ఇద్దరు కొడుకులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. హిందూ వారసత్వ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత పుట్టుకతోనే ఆస్తిపై హక్కు లభించే పాత సిద్ధాంతం వర్తించదని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ కుటుంబంలో పూర్వీకుల భూమి పంపకాలపై వివాదం చెలరేగింది. తన తండ్రి పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని తమకు వాటా ఇవ్వకుండా అమ్ముతున్నాడని ఆరోపిస్తూ భార్య, ఇద్దరు కొడుకులు సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఆ భూమిపై తమకు యాజమాన్య హక్కులు కల్పించాలని, ఆస్తిని విక్రయించకుండా శాశ్వత నిషేధాజ్ఞలు ఇవ్వాలని కోరారు. అయితే కేసు విచారణలో ఉండగానే సదరు వ్యక్తి 2011లో కొంత భాగాన్ని వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడు. దీంతో ఆ సేల్ డీడ్‌ను రద్దు చేయాలని పిటిషనర్లు కోర్టును అభ్యర్థించారు.

దిగువ కోర్టుల తీర్పును సమర్థించిన హైకోర్టు

ఈ వ్యాజ్యాన్ని పరిశీలించిన ట్రయల్ కోర్టు మే 2012లోనే కొట్టివేసింది. తండ్రి బతికుండగా కుమారులు, భార్య ఆస్తిలో వాటా కోరలేరని స్పష్టం చేసింది. అనంతరం 2015లో అదనపు జిల్లా న్యాయమూర్తి కూడా ఇదే తీర్పును సమర్థించారు. దీంతో ఆ తల్లి, కుమారులు మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా జస్టిస్ ఆశిష్ శ్రోతీ ధర్మాసనం విచారణ చేపట్టింది.

భార్య కో పార్ట్‌నర్ కాదు.. కుమారుడికి ఆ హక్కు ఉండదు

విచారణ సందర్భంగా జస్టిస్ ఆశిష్ శ్రోతీ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందూ చట్టం ప్రకారం భర్త ఆస్తిలో భార్య సహభాగస్వామి కాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకవేళ వాదనను పరిగణనలోకి తీసుకున్నా కేవలం కుమారులే ఆ కేటగిరీలోకి వస్తారని పేర్కొంది. అయినప్పటికీ తండ్రి విభజన ద్వారా పొందిన ఆస్తి ఆయన స్వార్జిత ఆస్తి కిందకే వస్తుందని, కాబట్టి ఆయన బతికుండగా ఆస్తి పంపకాలు కోరే హక్కు పిల్లలకు సైతం ఉండదని తేల్చిచెప్పింది.

సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ ఆదేశాలు

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు గతంలో ఉత్తమ్ వర్సెస్ సౌభాగ్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పును హైకోర్టు గుర్తుచేసింది. 1956లో హిందూ వారసత్వ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత పుట్టుకతోనే సంక్రమించే హక్కు పాత విధానంలో వర్తించదని ధర్మాసనం వివరించింది. పూర్వీకుల ఆస్తి అయినప్పటికీ, తండ్రి జీవించి ఉండగా కుమారుడు విభజనను డిమాండ్ చేయలేడని, తండ్రి మరణానంతరం మాత్రమే ఆ హక్కు సంక్రమిస్తుందని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

చరిత్రను చదివేవారు ఎందరో.. తమకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకునేవారు కొందరే!

సామాన్య స్థాయి నుంచి అంతర్జాతీయ గుర్తింపు వరకు.. 17 ఏళ్ల వ్యాపార ప్రస్థానంలో ఎస్.ఎస్. రాజు విజయగాథ రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జన్మదినం సందర్భంగా జై భీమ్ ప్రత్యేక కథనం : డాక్టర్, బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

కొన్ని ప్రయాణాలు కాలంతో ముగుస్తాయి.. మరికొన్ని ప్రయాణాలు కాలానికి తమదైన గుర్తింపును అందిస్తాయి. కొన్ని విజయాలు వ్యక్తిగత జీవితానికే పరిమితమవుతాయి.. మరికొన్ని విజయాలు కొత్త తరాలకు స్ఫూర్తినిచ్చే కథలుగా మారుతాయి. అలాంటి ఒక ప్రయాణాన్ని, ఒక వ్యాపారవేత్త ఎదుగుదలను, ఒక నాయకుడి సంకల్పాన్ని, ఒక వ్యక్తి ఆశయాలను ఆవిష్కరించే సందర్భమే ఎస్.ఎస్. రాజు జన్మదినం. ఒక మనిషి జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే ఆయన ఈ రోజు ఎక్కడ ఉన్నారో చూడటం మాత్రమే సరిపోదు. ఆయన ఎంచుకున్న మార్గం ఏమిటి? ఎదురైన సవాళ్లను ఎలా అధిగమించారు? తన ప్రయాణంలో ఎలాంటి విలువలకు ప్రాధాన్యత ఇచ్చారు? భవిష్యత్తు కోసం ఎలాంటి ఆశయాలను కలిగి ఉన్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి. ఎందుకంటే విజయానికి కనిపించేది ఒక రూపం మాత్రమే. కనిపించని వైపు కృషి ఉంటుంది. గుర్తింపు వెనుక నిరంతర ప్రయత్నం ఉంటుంది. ఒక సంస్థ ఎదుగుదల వెనుక ఎన్నో నిర్ణయాలు, అనుభవాలు, బాధ్యతలు ఉంటాయి. రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజు 17 ఏళ్ల వ్యాపార ప్రస్థానం కూడా ఈ కోణంలో పరిశీలించదగినది. రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ఒక గుర్తింపును నిర్మించుకోవాలనే లక్ష్యంతో సాగిన ఈ ప్రయాణం, ఆయన జన్మదినం సందర్భంగా గతాన్ని సమీక్షించుకోవడానికి, భవిష్యత్తు ఆశయాలను చర్చించడానికి ఒక సందర్భాన్ని అందిస్తోంది.

అధ్యాయం-1: ప్రతి గొప్ప ప్రయాణానికి ఒక ఆరంభం ఉంటుంది!

ఏ రంగంలోనైనా ఒక స్థాయికి చేరుకోవడం వెనుక లక్ష్యం, పట్టుదల, సమయపాలన, నిరంతర కృషి కీలక పాత్ర పోషిస్తాయి. అయితే వ్యాపార రంగంలో ఎదగడం అంటే కేవలం అవకాశాలను గుర్తించడం మాత్రమే కాదు. ఆ అవకాశాలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి నిలబెట్టుకోవడం కూడా అవసరం. జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లుగా సాగదు. కొన్ని అవకాశాలు అనుకున్న సమయానికి అందుబాటులోకి రావు. కొన్ని నిర్ణయాలు కొత్త సవాళ్లను తీసుకొస్తాయి. మరికొన్ని అనుభవాలు మన ఆలోచనా విధానాన్నే మార్చేస్తాయి. అలాంటి పరిస్థితుల్లో ఎదురుదెబ్బలను అంతిమంగా భావించకుండా, వాటి నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగడం విజయానికి అవసరమైన లక్షణం. ఎస్.ఎస్. రాజు వ్యాపార ప్రయాణాన్ని ఈ నేపథ్యంలో చూస్తే, 17 సంవత్సరాల కాలం ఆయనకు అనేక అనుభవాలను అందించిన ఒక ముఖ్యమైన దశగా నిలుస్తుంది. ఈ ప్రయాణంలో సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడంతో పాటు, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రమాణాలను నెలకొల్పాలనే లక్ష్యం కూడా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఎందుకంటే విజయం అనేది మనం చేరుకున్న స్థానం మాత్రమే కాదు.. అక్కడి నుంచి మరింత బాధ్యతతో ముందుకు సాగగలిగే సామర్థ్యం కూడా!

అధ్యాయం-2: రియల్ ఎస్టేట్ అంటే భూమి కాదు.. ఒక కుటుంబం భవిష్యత్తు!

రియల్ ఎస్టేట్ రంగం అనగానే చాలామందికి గుర్తుకొచ్చేది భూములు, ప్లాట్లు, పెట్టుబడులు, నిర్మాణాలు. కానీ ఈ రంగంలో వినియోగదారుల కోణాన్ని పరిశీలిస్తే మరో ప్రపంచం కనిపిస్తుంది. ఒక వ్యక్తి జీవితకాలం కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసే స్థలం వెనుక ఎన్నో ఆశలు ఉంటాయి.

ఒక కుటుంబం సొంత ఇంటి కోసం చేసే ప్రయత్నంలో ఎన్నో త్యాగాలు ఉంటాయి. పిల్లల భవిష్యత్తు కోసం భూమిని కొనుగోలు చేసే తల్లిదండ్రుల నిర్ణయం వెనుక ఒక తరం ఆశయం ఉంటుంది. అందుకే ఈ రంగంలో వ్యాపారం నిర్వహించే సంస్థకు ఆర్థిక లావాదేవీలతో పాటు ప్రజల విశ్వాసాన్ని గౌరవించే బాధ్యత కూడా ఉంటుంది. రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ 17 ఏళ్ల ప్రస్థానంలో ఎస్.ఎస్. రాజు నాయకత్వం గురించి చర్చించేటప్పుడు ఈ అంశం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. ఒక సంస్థ దీర్ఘకాలికంగా ఎదగాలంటే వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి స్పష్టమైన సమాచారం అందించడం, చట్టపరమైన నిబంధనలను పాటించడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యం. ఒక మంచి వ్యాపారవేత్తకు పెట్టుబడి సంపద కావచ్చు.. కానీ ఆ సంపదను నిలబెట్టే పునాది విశ్వాసం. ఆ విశ్వాసాన్ని సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాన్ని ప్రతి సందర్భంలో కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం.

అధ్యాయం-3: 17 ఏళ్లు.. ఒక సంఖ్య కాదు, ఒక బాధ్యత!

పదిహేడేళ్ల ప్రయాణం అంటే క్యాలెండర్‌లో గడిచిన సంవత్సరాలను లెక్కించడం మాత్రమే కాదు. కాలంతో పాటు మారిన పరిస్థితులను అర్థం చేసుకోవడం, అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం, కొత్త లక్ష్యాలను ఏర్పరచుకోవడం కూడా. వ్యాపార రంగంలో దీర్ఘకాలికంగా కొనసాగాలంటే మారుతున్న మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. వినియోగదారుల అవసరాల్లో వచ్చే మార్పులను గుర్తించాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. సంస్థ నిర్వహణలో క్రమశిక్షణను పాటించాలి. అదే సమయంలో ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, కస్టమర్లతో సంబంధాలను బాధ్యతాయుతంగా కొనసాగించాలి. ఎస్.ఎస్. రాజు 17 ఏళ్ల ప్రస్థానాన్ని జన్మదిన సందర్భంగా గుర్తుచేసుకోవడం అంటే గత విజయాలను మాత్రమే ప్రశంసించడం కాదు. ఈ అనుభవాన్ని భవిష్యత్తు అభివృద్ధికి ఎలా ఉపయోగించుకోవాలనే అంశాన్ని కూడా చర్చించడం. ఒక సంస్థ పేరు ప్రజలకు పరిచయం కావడానికి కొంత సమయం పట్టవచ్చు. కానీ ఆ పేరు పట్ల నమ్మకం ఏర్పడాలంటే నిరంతరంగా బాధ్యతాయుతమైన పనితీరు అవసరం. కాలం ఒక సంస్థ వయసును చెబుతుంది.. ఆ సంస్థ పాటించే విలువలు దాని భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

అధ్యాయం-4: పురస్కారాల వెనుక గుర్తింపు.. గుర్తింపు వెనుక బాధ్యత!

ఒక వ్యక్తి వృత్తిపరమైన ప్రయాణంలో పురస్కారాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి. అవి సాధించిన విజయాలను గుర్తుచేస్తాయి. కొత్త లక్ష్యాల వైపు ప్రయాణించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఎస్.ఎస్. రాజు అందుకున్నట్లు పేర్కొన్న పురస్కారాల జాబితాలో 2021, 2022 సంవత్సరాల యంగ్ అచీవర్ అవార్డులు, 2023 ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు, 2024 హాల్ ఆఫ్ ఫేమ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు, 2025 బెస్ట్ ఆర్గనైజేషన్ అవార్డు, 2025 ఎక్సలెన్స్ అవార్డు, 2026 గ్లోబల్ పీస్ అవార్డు ఉన్నాయి. ఈ పురస్కారాలు ఆయన ప్రయాణంలో భాగంగా పేర్కొనబడుతున్నాయి. వాటిని అందించిన సంస్థలు, అధికారిక ధ్రువీకరణ వివరాలు ప్రచురణకు ముందు పరిశీలించాలి. అయితే పురస్కారాల ప్రస్తావనతో పాటు ఒక ముఖ్యమైన అంశాన్ని గుర్తుంచుకోవాలి. అవార్డు అందుకోవడం ఒక ఘట్టం మాత్రమే. ఆ గుర్తింపుకు తగిన స్థాయిలో బాధ్యతను కొనసాగించడం నిరంతర ప్రక్రియ. ఒక అవార్డు వ్యక్తిని వేదికపై నిలబెట్టవచ్చు. కానీ ప్రజల విశ్వాసం అతన్ని సమాజంలో నిలబెడుతుంది. ఒక పురస్కారం వ్యక్తిగత విజయాన్ని గుర్తించవచ్చు. కానీ ఒక వ్యక్తి తన సంస్థ ద్వారా సృష్టించిన అవకాశాలు, వినియోగదారులకు అందించిన సేవలు, సమాజానికి చేసిన మేలు అతని ప్రస్థానానికి మరింత విస్తృతమైన అర్థాన్ని ఇస్తాయి. గుర్తింపు వచ్చినప్పుడు గర్వపడటం సహజం.. ఆ గుర్తింపును మరింత బాధ్యతగా మార్చుకోవడమే నిజమైన నాయకత్వం.

అధ్యాయం-5: సంపాదన ఒక విజయం.. సమాజానికి ఉపయోగపడటం మరో విజయం!

వ్యాపారంలో ఎదగాలనే ఆశయం సహజం. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజంలోని అవసరాలను గుర్తించడం కూడా ముఖ్యమే. సమాజంలో కొందరికి విద్యావకాశాలు అందుబాటులో ఉండవు. మరికొందరు ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతుంటారు. ఇంకొందరు అనారోగ్యం, కుటుంబ సమస్యలు, ఉపాధి కొరత వంటి పరిస్థితులను ఎదుర్కొంటుంటారు. ఇలాంటి సందర్భాల్లో తమకు సాధ్యమైనంత సహాయం అందించే వ్యక్తులు, సంస్థలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడగలవు. అనాథ పిల్లల సంక్షేమం, సేవా సంస్థల కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై ఎస్.ఎస్. రాజు చూపుతున్న ఆసక్తి ఆయన ప్రస్థానంలో సామాజిక బాధ్యతకు సంబంధించిన కోణాన్ని తెలియజేస్తోంది. సేవ అనేది కేవలం ఆర్థిక సహాయంతోనే పరిమితం కాదు. ఒక విద్యార్థికి మార్గనిర్దేశం చేయడం, యువతకు నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాలు కల్పించడం, అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం, సమాజంలో మానవీయ విలువలను ప్రోత్సహించడం కూడా సేవలో భాగమే. వ్యాపార సంస్థలు తమ సామర్థ్యానికి అనుగుణంగా సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజలకు ఉపయోగపడగలవు. మన విజయాన్ని మనం ఎంత గొప్పగా చెప్పుకున్నామన్నది కాదు.. మన ఎదుగుదల వల్ల సమాజానికి ఎంత ఉపయోగం కలిగిందన్నదే మరింత ముఖ్యమైన ప్రశ్న.

అధ్యాయం-6: యువతకు ఒక సందేశం.. విజయానికి షార్ట్‌కట్ ఉండదు!

నేటి యువతలో అనేక ఆశయాలు ఉన్నాయి. కొందరు వ్యాపారవేత్తలు కావాలనుకుంటారు. మరికొందరు ఉద్యోగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకుంటారు. ఇంకొందరు తమ సొంత సంస్థలను ప్రారంభించి కొత్త అవకాశాలను సృష్టించాలని భావిస్తారు. కానీ ఏ లక్ష్యాన్ని ఎంచుకున్నా, దానిని సాధించడానికి క్రమశిక్షణతో కూడిన కృషి అవసరం. సోషల్ మీడియాలో కనిపించే విజయాల వెనుక ఉన్న కష్టాలు చాలాసార్లు మనకు కనిపించవు. ఒక సంస్థ ఎదుగుదల వెనుక ఎన్నో నిర్ణయాలు ఉంటాయి. ఒక నాయకుడి గుర్తింపు వెనుక అనేక అనుభవాలు ఉంటాయి. ఒక వ్యక్తి సాధించిన స్థానం వెనుక నిరంతరంగా నేర్చుకునే ప్రయత్నం ఉంటుంది.

యువత ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి.

వ్యాపారంలోకి రావాలనుకునేవారు ముందుగా ఆ రంగాన్ని అధ్యయనం చేయాలి. ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలి. చట్టపరమైన బాధ్యతలను తెలుసుకోవాలి. వినియోగదారులకు తప్పుడు హామీలు ఇవ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలి. అన్నింటికంటే ముఖ్యంగా, మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించలేకపోయినా తమ లక్ష్యాలను సమీక్షించుకుంటూ ముందుకు సాగాలి. ఓటమి ఎదురైతే ప్రయాణం ముగిసిపోయిందని కాదు.. మనం ఎంచుకున్న మార్గాన్ని మళ్లీ పరిశీలించుకోవాల్సిన సమయం వచ్చిందని అర్థం. ఎస్.ఎస్. రాజు జన్మదినం సందర్భంగా యువత గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన సందేశం ఇదే: లక్ష్యం ఎంత ముఖ్యమో, ఆ లక్ష్యాన్ని సాధించే మార్గంలో పాటించే విలువలు కూడా అంతే ముఖ్యం.

అధ్యాయం-7: జన్మదినం.. వయసుకు కాదు, ఆశయాలకు కొత్త ఆరంభం!

ప్రతి పుట్టినరోజు జీవితంలో ఒక కొత్త మైలురాయి. గడిచిన కాలాన్ని గుర్తుచేసుకుంటూ, సాధించిన విజయాలను సమీక్షించుకుంటూ, ఇంకా సాధించాల్సిన లక్ష్యాలపై దృష్టి పెట్టడానికి ఇది ఒక సందర్భం. ఎస్.ఎస్. రాజు జీవితంలో 17 ఏళ్ల వ్యాపార ప్రస్థానం ఒక ముఖ్యమైన అధ్యాయం. అయితే ఏ విజయ ప్రయాణమైనా ఒక దశతో ముగిసిపోదు. కొత్త అవకాశాలు, మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న బాధ్యతలు భవిష్యత్తుకు కొత్త దిశలను సూచిస్తాయి. రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ మరింత అభివృద్ధి చెందడం, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, సంస్థాగత ప్రమాణాలను మెరుగుపరచడం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలు భవిష్యత్తు ప్రయాణంలో ప్రాధాన్యతను సంతరించుకోవచ్చు. జన్మదిన వేడుకల్లో అందుకునే శుభాకాంక్షలు ఆనందాన్ని ఇస్తాయి. కానీ ఆ శుభాకాంక్షలతో పాటు వచ్చే బాధ్యతను గుర్తుంచుకోవడం మరింత ముఖ్యం. ఎందుకంటే నిన్నటి విజయాలు ఈ రోజు

గర్వకారణాలు కావచ్చు. కానీ రేపటి విజయాలు ఈ రోజు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయి.

జన్మదిన ప్రత్యేక సందేశం

ఎస్.ఎస్. రాజు గారి 17 ఏళ్ల వ్యాపార ప్రయాణం మరిన్ని విజయాలకు నాంది కావాలి. ఆయన నాయకత్వంలో రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ మరింత అభివృద్ధి చెందాలి. వ్యాపారంలో నైతిక విలువలు, పారదర్శకత, వినియోగదారుల పట్ల బాధ్యత మరింత బలపడాలి. యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు, సామాజిక బాధ్యతకు సంబంధించిన ప్రయత్నాలు విస్తరించాలి. వ్యక్తిగత విజయాలు, సంస్థాగత అభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడే కొత్త అవకాశాలు సృష్టించాలి. జీవితంలో సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తు కోసం మరింత గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకునే ఈ ప్రత్యేక సందర్భంలో ఎస్.ఎస్. రాజు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ ప్రయాణం మరిన్ని విజయాలకు చిరునామా కావాలి. మీ ఆశయాలు కొత్త అవకాశాలకు మార్గం కావాలి. మీ ఎదుగుదల మరెందరికో స్ఫూర్తిగా నిలవాలి. ఒక ప్రయాణం-17 ఏళ్ల ప్రస్థానం.. ఎన్నో ఆశయాలు.. మరిన్ని విజయాల దిశగా! జన్మదిన శుభాకాంక్షలు ఎస్.ఎస్. రాజు గారు!

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

జనగణనలో కులగణన తప్పనిసరిగా చేపట్టాలి

సామాజిక న్యాయానికి కులగణన కీలకం
ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి

హన్మకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలోని వివిధ సామాజిక వర్గాల జనాభా, వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి రావాలంటే కులగణన అవసరమని పేర్కొన్నారు.హన్మకొండ రాంనగర్‌లోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాస్ సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కులగణన, సామాజిక న్యాయం, ఎన్నికల హామీల అమలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే వివిధ కులాల జనాభా ఎంత ఉందో, ఆయా వర్గాలు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక వనరులు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో ఏ స్థితిలో ఉన్నాయో తెలియజేసే విశ్వసనీయమైన గణాంకాలు అవసరమన్నారు. కులగణన ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవసరమైన విధానాలను రూపొందించవచ్చని తెలిపారు.కులగణన అనేది కేవలం జనాభా లెక్కింపు మాత్రమే కాదని, సమాజంలో నెలకొన్న అసమానతలను గుర్తించి వాటిని తగ్గించేందుకు అవసరమైన విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సహా వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు వాస్తవ గణాంకాల ఆధారంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులాలవారీగా జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలని కోరారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంతో పాటు అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, భారత్ బచావో రాష్ట్ర సలహాదారు డాక్టర్ రాజా మహమ్మద్, భారత్ బచావో జిల్లా చైర్మన్ దొమ్మటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు రాజేష్ నాయక్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, జ్యోతిరావు పూలే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఏఐసీటీయూ అధ్యక్షుడు మంద బద్రయ్య, కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, బీఎల్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓదయ్య, కునూరు వెంకటేశ్వర్లు, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో పరిశోధనా పత్రం సమర్పించనున్న డా. సంకినేని వెంకటయ్య

గ్రామీణాభివృద్ధి, స్థానిక స్వపరిపాలనపై పరిశోధన

హనుమకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

హైదరాబాద్‌లోని డా. ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 30, 31 తేదీల్లో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. సంకినేని వెంకటయ్య పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు.ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలులి ప్రధాన అంశంగా నిర్వహించనున్న ఈ సదస్సులో ఆవిష్కరణలు, విధానాలు, సుపరిపాలన ద్వారా సుస్థిర ఆర్థిక వ్యవస్థల నిర్మాణంపై చర్చించనున్నారు. ఈ సదస్సుకు విద్యావేత్తలు, పరిశోధకులు, విధాన రూపకర్తలు హాజరుకానున్నారు.ఈ సదస్సులో భాగంగా లిగ్రామీణాభివృద్ధి, స్థానిక స్వపరిపాలన ద్వారా సుస్థిర ఆర్థిక వృద్ధి, సమ్మిళిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గాలులి అనే అంశంపై డా. సంకినేని వెంకటయ్య పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు.ఈ పరిశోధనలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, స్థానిక స్వపరిపాలనా సంస్థల పాత్ర, సుస్థిర ఆర్థిక వృద్ధి, సమాన అభివృద్ధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక అంశాలను విశ్లేషించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ విధానాలు, పంచాయతీరాజ్ సంస్థలు, స్థానిక పాలనా వ్యవస్థల పాత్రను వివరించనున్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అసమానతలను తగ్గించడం, వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందించడం, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధిని సాధించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, సమ్మిళిత మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సమాన అవకాశాలను పెంపొందించడం వంటి అంశాలు ఈ పరిశోధనలో చర్చకు రానున్నాయి.డా. సంకినేని వెంకటయ్య ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమెన్స్ పీజీ కళాశాలలో ఉప ప్రిన్సిపాల్‌గా, సహాయ ఆచార్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగాధిపతిగా కూడా సేవలందించారు.ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు, స్థానిక పాలన వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో జరిగే ఈ సదస్సులో ఆయన పరిశోధనా పత్రం సమర్పించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

బరాబర్ వేధిస్తాం!

మాకు అధికారం ఉన్నదే అక్రమాలను పెంచి పోషించడానికి!
నిజాయితీగా మాట్లాడితే క్రిమినల్ కేసులు పెట్టిస్తాం!
జాగ్రత్త.. మా తప్పులను ఎవరు ప్రశ్నించొద్దు!
పోరాటం చేస్తున్న విద్యార్థులను కచ్చితంగా అణగదొక్కుతాం!
మీ దిక్కున్న చోట చెప్పుకోండి.. మా అధికార బలం ముందు మీ గొంతు వినిపించదు!
అధికార హోదాలో విద్యార్థుల జీవితాలను నాశనం చేయడమే మా బాధ్యతా?
విశ్వవిద్యాలయంలో నిజాయితీపరులను ఉండనివ్వం!
పిహెచ్డి సీట్ల కోసం సంతకాలు పెట్టింది మేమే, ఇప్పుడు వద్దంటున్నది కూడా మేమే
పీహెచ్‌డీ విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేసే వరకు నిద్రపోము.
చిట్టీలు నడుపుతాం.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటాము.
సమస్యలను సృష్టించేది మేమే.. జటిలం చేసేది మేమే.. అణిచివేసేది కూడా మేమే
అధికార హోదాలో మాకు అన్ని ప్రభుత్వ శాఖల సహకారం ఉందనే ధీమా
అక్రమాలను ప్రశ్నిస్తే క్రిమినల్ కేసులు
న్యాయం కోరితే వేధింపులు

కేయూ క్యాంపస్, 29 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, పరిశోధనలకు ప్రోత్సాహం కల్పించడం, అర్హులైన వారికి ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించడం విశ్వవిద్యాలయాల ప్రధాన లక్ష్యం. కానీ అదే విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడితే, తమ సమస్యలకు పరిష్కారం లభించక ఆవేదన వ్యక్తం చేయాల్సి వస్తే, సంబంధిత పరిపాలనా వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు తలెత్తడం సహజం. ముఖ్యంగా పీహెచ్‌డీ ప్రవేశాలు, సీట్ల కేటాయింపు, పరిశోధన అవకాశాలకు సంబంధించిన సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ అంశంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

అధికారమా.. బాధ్యతా? విద్యార్థుల భవిష్యత్తే ప్రయోగశాలా?

అధికార హోదాలో ఉన్న వ్యక్తులు తమకు అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి. విశ్వవిద్యాలయంలో ఏదైనా సమస్య తలెత్తితే దాని మూలాలను గుర్తించి పరిష్కరించాలి. విద్యార్థులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారి వాదనను వినాలి. తప్పులు జరిగాయని ఆరోపణలు వస్తే వాటిని పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి. అంతేకానీ, అధికార హోదాను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం విద్యార్థుల్లో ఏర్పడితే అది విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.అధికారం అంటే ప్రజలకు, విద్యార్థులకు సేవ చేయడానికి లభించిన బాధ్యతే తప్ప.. ఎవరినైనా భయపెట్టడానికి లభించిన ఆయుధం కాదు. అధికారుల నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలి. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిబంధనలు, న్యాయం, సమానత్వం ప్రధానంగా ఉండాలి. అధికారులపై వచ్చే ఆరోపణలను కూడా పక్షపాతం లేకుండా పరిశీలించి, తప్పు చేసినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి.

నిజాయితీగా ప్రశ్నిస్తే క్రిమినల్ కేసులా?

విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిణామాలపై విద్యార్థులు ప్రశ్నలు లేవనెత్తడం, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, విద్యార్థి సంఘాల ద్వారా న్యాయం కోరడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమైన ప్రక్రియ. విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడితే వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అయితే, విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం, ప్రశ్నించినందుకు వేధింపులకు గురిచేయడం లేదా క్రిమినల్ కేసుల పేరుతో భయపెట్టడం జరుగుతోందనే ఆరోపణలు వస్తే వాటిని తేలికగా తీసుకోకూడదు. ఈ ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నాయా? ఏవైనా కేసులు నమోదయ్యాయా? నమోదైతే వాటికి సంబంధించిన కారణాలు ఏమిటి? విద్యార్థుల ఫిర్యాదులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలి.చట్టబద్ధంగా తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం ఒక అంశమైతే, కేవలం ప్రశ్నించినందుకు లేదా ఫిర్యాదు చేసినందుకు ఎవరినైనా లక్ష్యంగా చేసుకోవడం మరో అంశం. ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను అధికారులు గుర్తించాలి. విద్యార్థులపై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారనే అనుమానాలకు తావులేకుండా వ్యవహరించాలి.

సమస్యలను పరిష్కరించాల్సిన వారే సమస్యలకు కారణమవుతున్నారా?

విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పరిపాలనపై ఉంటుంది. సమస్యలను పరిష్కరించకుండా వాయిదా వేయడం, విద్యార్థుల ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వకపోవడం, ఒక సమస్య పరిష్కారం కోసం విద్యార్థులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడటం వంటి అంశాలు ఉంటే వాటిపై సమీక్ష జరగాలి.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన వ్యవస్థే వాటిని మరింత జటిలం చేస్తోందనే భావన ఏర్పడటం ఏ విద్యా సంస్థకూ మంచిది కాదు. సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థులను తప్పుబట్టడం కంటే, వారి ఫిర్యాదుల్లోని వాస్తవాలను గుర్తించడం ముఖ్యం. పరిపాలనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలి. నిర్ణయాల్లో పొరపాట్లు జరిగితే సవరించుకోవాలి. అధికారుల పనితీరుపై ప్రశ్నలు వచ్చినప్పుడు సమాధానాలు ఇవ్వడం వారి బాధ్యత.అలాగే అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని ఆధారాలతో పరిశీలించాలి. ఆరోపణలు నిజమని నిర్ధారణ కాకముందే ఎవరినీ దోషులుగా చిత్రీకరించకూడదు. అదే సమయంలో ఆరోపణలను విస్మరించి సమస్యలను పక్కనపెట్టకూడదు. పారదర్శక విచారణ ద్వారానే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

అధికారులపై ఆరోపణలు వస్తే ప్రభుత్వ శాఖలు స్పందించవా?

విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు న్యాయం జరగడం లేదని భావించినప్పుడు వారు ఉన్నతాధికారులను, సంబంధిత ప్రభుత్వ శాఖలను ఆశ్రయించే అవకాశం ఉండాలి. విద్యార్థుల ఫిర్యాదులను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకునే వ్యవస్థ సమర్థంగా పనిచేయాలి. ఒక కార్యాలయంలో సమస్య పరిష్కారం కాకపోతే మరో కార్యాలయాన్ని ఆశ్రయించినా న్యాయం దక్కడం లేదనే భావన విద్యార్థుల్లో కలగకూడదు. విశ్వవిద్యాలయ పరిపాలనపై ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపించాలి. విద్యార్థుల వాదనలను వినాలి. అవసరమైన పత్రాలను పరిశీలించాలి. విచారణ ఫలితాలను వెల్లడించాలి. బాధ్యత కలిగిన అధికారులపై ఆరోపణలు ఉన్నప్పుడు వాటిని అదే వ్యవస్థలో నిర్లక్ష్యంగా వదిలేయకుండా నిష్పక్షపాతంగా పరిశీలించే విధానం ఉండాలి.అధికారులందరూ ఒకే విధంగా వ్యవహరిస్తున్నారని లేదా అన్ని ప్రభుత్వ శాఖలు ఆరోపణలకు సహకరిస్తున్నాయని ఆధారాలు లేకుండా చెప్పడం సముచితం కాదు. అయితే విద్యార్థులకు న్యాయం అందించడంలో ఏ శాఖ అయినా నిర్లక్ష్యం వహిస్తే, ఆ నిర్లక్ష్యంపై ప్రశ్నించే హక్కు ప్రజలకు, విద్యార్థులకు ఉంటుంది.

పోరాటం చేస్తున్న విద్యార్థుల గొంతు వినిపించాలి!

తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థులను శత్రువులుగా చూడకూడదు. వారి సమస్యలను వినాలి. వారి వాదనలకు సమాధానాలు చెప్పాలి. విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు లేవనెత్తుతున్న అంశాలను కూడా పరిశీలించాలి. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులకు రక్షణ కల్పించడం, ఫిర్యాదుల పరిష్కారానికి మార్గం చూపడం విద్యా సంస్థల బాధ్యత.విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వదిలేస్తే అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా పరిశోధన విద్యపై విద్యార్థుల్లో నమ్మకం తగ్గవచ్చు. అందువల్ల అధికారులు ముందుగానే స్పందించి, సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి!

పీహెచ్‌డీ ప్రవేశాలపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు విద్యార్థుల ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు కోరుతున్నారు. అర్హులైన విద్యార్థులకు నిబంధనలకు అనుగుణంగా ప్రవేశ అవకాశాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను వెల్లడించాలని, ప్రవేశాల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధికారులు మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ఉన్నత విద్య కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థులు నిరాశకు గురికాకుండా చూడాలి. ఫిర్యాదులు చేసిన విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన రక్షణ కల్పించాలి. వేధింపులకు సంబంధించిన ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.అధికారులారా.. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. పీహెచ్‌డీ ప్రవేశాలపై స్పష్టత ఇవ్వండి. అర్హులైన విద్యార్థులకు న్యాయం చేయండి. విశ్వవిద్యాలయంలో పారదర్శకతను పెంపొందించి, ఉన్నత విద్యపై విద్యార్థులకు నమ్మకాన్ని కల్పించండి.నిజాయితీగా పనిచేసే వ్యవస్థలో ప్రశ్నలకు భయం ఉండదు. ఫిర్యాదులకు ప్రతీకారం ఉండదు. న్యాయం కోరేవారికి నిరాశ ఎదురుకాదు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం ప్రతి విద్యా సంస్థకు అత్యంత ముఖ్యమైన బాధ్యత.

నిజాయితీని ప్రశ్నలతో కొలవాలి.. అధికార దర్పంతో కాదు!

విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ప్రశ్నించడం ఆగకూడదు!.

నంబర్ ప్లేట్లు లేని 26 బైక్‌లు స్వాధీనం

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 26 నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులపై కేసులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధమని ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ తెలిపారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను నేరాలకు ఉపయోగించినా, ప్రమాదాలకు గురైనా వాటిని గుర్తించడం పోలీసులకు ఇబ్బందిగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ అమర్చుకోవాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకపై కూడా

ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హనుమకొండ, కాజీపేట, వరంగల్ సీఐలు ప్రవీణ్ కుమార్, వెంకన్న, సుజాతతో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో దివ్యాంగులకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి !

ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళ ప్రజా పాలన శాస్త్రం మానవ వనరుల నిర్వహణ శాస్త్రం కాకతీయ యూనివర్సిటీ వరంగల్ - 9152961346

రాజకీయాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం దక్కాలి.

సమాజాన్ని ఉన్నతస్థాయిలో భావితం చేయగల శక్తివంతులు దివ్యాంగులు.

ప్రభుత్వం ప్రతిపక్షాలు దివ్యాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి.

గవర్నర్ సైతం నివ్వేరపోయే పరిపాలన అందించగల సమర్థులు దివ్యాంగ మేధావులే.

ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూప నిర్వచనం దివ్యాంగ మేధావులు

అవినీతి రహిత సమాజం దివ్యాంగులైన మేధావులతోనే సాధ్యం.

లక్ష్యసాధనలో ఆగమవుతున్న దివ్యంగులు.

దివ్యాంగుల మేధస్సు ప్రజాస్వామ్యాన్ని ఉన్నతంగా ప్రభావితం చేయగలదు

ప్రభుత్వాలు ప్రతిపక్షాలు దివ్యాంగుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

సమజం ఆశిస్తున్న ఆశయం కోసం మాత్రమే జీవించే వాళ్ళు దివ్యాంగులు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:

సమాజంలో మారుతున్న రాజకీయ పరమైన సమీకరణలకు అనుగుణంగా దివ్యాంగులకు రాజకీయపరమైన సదవకాశాలు లభించి తీరాలని డాక్టర్ బరిగెల శివ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఎన్నిక చేయబడే ఎమ్మెల్సీ అవకాశాలకు దివ్యాంగులైన మేధావులను ఎంపిక చేసి ప్రభుత్వం గానీ ప్రతిపక్షాలు గాని వాళ్ళ నిజాయితీని చాటుకోవాలని అన్నారు. దివ్యాంగులకు రాజకీయపరమైన అవకాశాలు కల్పించగలిగినట్లయితే సమాజాన్ని ఉన్నతంగా ప్రభావితం చేయగలరని బలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. రాజకీయాలు స్వార్థంతో నిండిపోయి ఎక్కడ చేసిన అవినీతి విచ్చలవిడిగా కనిపిస్తుండగా సమాజంలో జరుగుతున్న అవినీతిని రూపుమాపడం కోసం దివ్యాంగులైన మేధావులు శక్తి వంచన లేకుండా కృషి చేయగలరని అన్నారు. శక్తికి మించిన సామర్థ్యాన్ని కనపరచడంలో దివ్యంగులకు మరెవరు సాటి రారని వర్ణించారు. చట్టసభల్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే దివ్యాంగులైన మేధావులు రాజకీయపరంగా ఎదిగితేనే తప్ప నేటి రాజకీయాల్లో అవి సాధ్యపడేవి కాదన్నారు. దివ్యాంగులు వాళ్ల జీవితాల్లో ఎలాంటి స్వార్థాన్ని ఆశింపకుండా సమాజాన్ని ఉన్నత స్థాయిలో ప్రభావితం చేయగలరని అన్నారు. తన వంతు కృషిగా దివ్యాంగులైన మేధావులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయపరమైన అవకాశాలు కల్పించి తీరాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం లోని ప్రభుత్వ పాలన శాస్త్ర మానవ వణరుల విభాగ అధిపతి ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళ దివ్యాంగుల హక్కుల కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనది అయినందునే తనకు పూర్తి మద్దతునిస్తూ దివ్యాంగుల హక్కులు రక్షించబడే వరకు తను రచిస్తున్న వ్యాసాలకు సంపూర్ణ సహకారాలతో తోడ్పాటును అందిస్తామంటూ తెలియజేశారు.

రాజకీయపరమైన హక్కులలో దివ్యాంగుల వాటా వచ్చి తీరాల్సిందే..

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కును కల్పించింది. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. అయితే, సమాజంలో అన్ని వర్గాల్లో అత్యంత బలహీన ముఖ్యమైన వర్గమైన దివ్యాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో ఇప్పటికీ తగిన అవకాశాలు లభించడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా కింద నామినేట్ చేసే ఎమ్మెల్సీ పదవిని దివ్యాంగులకు కేటాయించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక సంస్థలు గంభీరంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది జగద్విదితం. దివ్యాంగులను కేవలం పింఛన్లు పొందే వ్యక్తులుగా లేదా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా మాత్రమే చూడటం సరైన దృక్పథం కాదు. వారు కూడా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు. విద్య, ఉద్యోగం, పరిశోధన, పరిపాలన, సామాజిక సేవ, ప్రజా ఉద్యమాలు వంటి రంగాల్లో దివ్యాంగులు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. అయినప్పటికీ, రాజకీయ నిర్ణయాల్లో వారి భాగస్వామ్యం పరిమితంగానే ఉంది. దివ్యాంగుల జీవితాలను ప్రభావితం చేసే విధానాలు రూపొందించే సమయంలో వారి అనుభవాలకు, అభిప్రాయాలకు, అవసరాలకు తగిన ప్రాధాన్యత లభించాలి. వారి సమస్యలను వారి తరఫున మరొకరు చెప్పడం కంటే, దివ్యాంగులే చట్టసభల్లో తమ గొంతును వినిపించే అవకాశం పొందడం ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం రాష్ట్ర శాసనమండలిలో గవర్నర్ నామినేట్ చేసే సభ్యులకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, కళలు, సహకార ఉద్యమం, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష జ్ఞానం లేదా అనుభవం కలిగిన వ్యక్తులను నామినేట్ చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సాధికారత, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులు సామాజిక సేవా రంగంలో తమ సేవల ఆధారంగా ఈ అవకాశాన్ని పొందేందుకు పరిశీలించకుండా ఉండటం శోచనీయం. అయితే, గవర్నర్ కోటాలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయించాలని ప్రస్తుతం రాజ్యాంగం తప్పనిసరి చేయడం లేదు. అందువల్ల దివ్యాంగులకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించేందుకు అవసరమైన చట్టపరమైన, రాజ్యాంగపరమైన మార్గాలను ప్రభుత్వం పరిశీలించాలి. అదే సమయంలో, ప్రస్తుత నిబంధనల పరిధిలో అర్హత కలిగిన దివ్యాంగుల హక్కుల కార్యకర్తలకు నామినేషన్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా దివ్యాంగులకు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు సరిపడా సామాజిక భద్రత, పింఛన్లు కల్పించాలి. విద్య, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రవాణా వ్యవస్థలను దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా అభివృద్ధి చేయాలి. మహిళా దివ్యాంగుల భద్రత, విద్య, ఉపాధి, ఆరోగ్య హక్కులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. మానసిక వైకల్యాలు కలిగిన వ్యక్తులు, అధిక సహాయం అవసరమైన దివ్యాంగులు, దివ్యాంగ పిల్లల హక్కులను పరిరక్షించాలి. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో దివ్యాంగుల సంఘాలు, హక్కుల కార్యకర్తలకు భాగస్వామ్యం కల్పించాలి. ఈ సమస్యలను శాసనమండలిలో నిరంతరం ప్రస్తావించి, ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చేయడానికి దివ్యాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం ఉపయోగపడుతుందనేది వాస్తవం. తెలంగాణ రాష్ట్రం దివ్యాంగుల రాజకీయ సాధికారతకు ఒక ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉంది. దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, నిర్ణయాధికార వ్యవస్థల్లోనూ వారికి స్థానం కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నామినేషన్లలో దివ్యాంగుల హక్కుల కోసం విశేష సేవలందించిన వ్యక్తులకు అవకాశం కల్పించడం ఈ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. అంతేకాకుండా, దివ్యాంగుల రాజకీయ ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసేందుకు వివిధ ప్రజాస్వామిక మార్గాలను ప్రభుత్వం పరిశీలించాలి. అన్ని రాజకీయ పార్టీలు కూడా దివ్యాంగులను కేవలం ఓటర్లుగా చూడకుండా, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ, పరిపాలనా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులుగా గుర్తించాలి. వారి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించాలి. ఇది దయ కోసం చేసే విజ్ఞప్తి కాదు. సామాజిక న్యాయం కోసం చేసే డిమాండ్. దివ్యాంగులకు ఎమ్మెల్సీ పదవి కల్పించాలనే డిమాండ్‌ను దయాదాక్షిణ్యాల కోణంలో చూడకూడదు. ఇది సమానత్వం, గౌరవం, ప్రజాస్వామిక భాగస్వామ్యం, రాజకీయ సాధికారతకు సంబంధించిన అంశం. దివ్యాంగులు తమ అనుభవాల ఆధారంగా సమాజంలోని అనేక సమస్యలను లోతుగా అర్థం చేసుకోగలరు. తగిన అవకాశం లభిస్తే చట్టాల రూపకల్పన, విధాన నిర్ణయాలు, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణలో కీలకపాత్ర పోషించగలరు. దివ్యాంగుల కోసం రూపొందించే పథకాలు వారి భాగస్వామ్యంతో రూపొందినప్పుడే వాటి ప్రభావం మరింత మెరుగ్గా ఉంటుంది. అందుకే వారి గొంతు చట్టసభల్లో వినిపించడం ప్రజాస్వామ్యానికి అవసరం. తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నామినేషన్లలో దివ్యాంగులకు న్యాయమైన అవకాశం కల్పించాలనే డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. దివ్యాంగుల హక్కుల కోసం విశేష కృషి చేసిన ప్రతిభావంతులను గుర్తించి, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా వారికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలను పరిశీలించాలి. దివ్యాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, సమాజాన్ని మరింత సమానత్వంతో కూడినదిగా తీర్చిదిద్దుతుంది. సంక్షేమం నుంచి సాధికారత వైపు, ఆధారపడే స్థితి నుంచి నిర్ణయాధికారం వైపు దివ్యాంగుల ప్రయాణానికి రాజకీయ ప్రాతినిధ్యం ఒక ముఖ్యమైన సాధనంగా మారాలి. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల రాజకీయ సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నామినేషన్లలో దివ్యాంగులకు న్యాయమైన అవకాశం కల్పించాలి. ప్రత్యేక కేటాయింపుకు అవసరమైన చట్టపరమైన మార్గాలను కూడా పరిశీలించాలి. "సంక్షేమం మాత్రమే కాదు-రాజకీయ సాధికారత కావాలి". "దివ్యాంగులకు గౌరవం కావాలి-చట్టసభల్లో ప్రాతినిధ్యం కావాలి". "దివ్యాంగుల గొంతు చట్టసభల్లో వినిపించాలి-సామాజిక న్యాయం సాకారం కావాలి".

నరకాసుర వధకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికార యంత్రాంగం, ఉత్సవ కమిటీ సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

దీపావళి పండుగను పురస్కరించుకుని నవంబర్ 6, 2026న వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో పాటు నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అగ్నిమాపక చర్యలు, వైద్య సేవలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నరకాసుర దహన కార్యక్రమం సందర్భంగా అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఉత్సవ కమిటీ సభ్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్అండ్‌బీ ఈఈ రాజేందర్, డీఎంహెచ్‌వో రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మారుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మారుపల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లిగుంట వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరం

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బొల్లిగుంట వాగ్దేవి కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసులు, ఎంజీఎం ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో మొత్తం 150 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో పండ్లు, పండ్ల రసాలు, ఇతర అల్పాహార పదార్థాలను అందించారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, ఎంజీఎం ఆసుపత్రి వైద్య బృందం, వాగ్దేవి కళాశాల ఫార్మ్‌డీ ప్రిన్సిపాల్ కమల్ యాదవ్, మామునూరు, ఏనుమాముల, గీసుకొండ సీఐలు, సంగెం, పర్వతగిరి, ఏనుమాముల, మామునూరు ఎస్సైలు, పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత సందేశంతో 5కే, 10కే వాక్ రన్

హన్మకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఏక్తా దివస్--జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈ నెల 31న 5కే, 10కే వాక్ రన్ నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు. అప్రమత్తతపై అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వాక్ రన్ శనివారం ఉదయం 6 గంటలకు హనుమకొండ పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి మట్టేవాడ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగి, తిరిగి హనుమకొండ పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకోవడంతో కార్యక్రమం ముగుస్తుంది. ఈ వాక్ రన్‌లో పురుషులు, మహిళలు, వయోవృద్ధులు పాల్గొనవచ్చని సీపీ తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

21 రోజులుగా పోరాటం చేస్తున్న ఎఫ్ ఎం జి విద్యార్థులకు న్యాయం చేయాలి!

ఆరోగ్యశాఖ మంత్రి, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన డా. బరిగెల శివ

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ.. న్యాయం జరిగే వరకు పోరాటం!

హైదరాబాద్ అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

విదేశాల్లో ఎంబీబీఎస్ వైద్య విద్యను పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి వచ్చిన ఎఫ్ ఎం జి (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్) విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డా. బరిగెల శివ కోరారు. స్టైపెండ్, జీతభత్యాలు తదితర అంశాల్లో తమకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు గత 21 రోజులుగా ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకెళు తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో, ఈ అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు డా. బరిగెల శివ తెలిపారు. అదేవిధంగా, రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారి దృష్టికి కూడా ఎఫ్ ఎం జి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్లినట్లు వెల్లడించారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా సంబంధిత నాయకులు, ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని కోరారు. విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకుని దేశానికి తిరిగి వచ్చిన వైద్య పట్టభద్రులు తమ వృత్తిపరమైన భవిష్యత్తు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంబంధిత నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థుల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరుతాయని ఆశిస్తున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి కొనసాగిస్తాను. – డా. బరిగెల శివ, ఎమ్మెల్సీ అభ్యర్థి । జై భీమ్ టీవీ ఫౌండర్ ు చైర్మన్ । ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు.

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

విద్యారంగ సమస్యలపై మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం: మంద శ్రీకాంత్

హనుమకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్):

హనుమకొండ నగరంలో నవంబర్ 25, 26, 27 తేదీల్లో నిర్వహించనున్న భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థలు, వసతి గృహాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్ఎంహెచ్ కళాశాల, వసతి గృహాలకు కూడా సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంద శ్రీకాంత్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 8,154 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ విద్యార్హత పత్రాలను పొందేందుకు సొంత డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్‌లో నిర్వహించనున్న జిల్లా మహాసభల్లో హనుమకొండ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను సమీకరించి పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు విద్యార్థులు, యువత, విద్యారంగ అభిమానులు తమ వంతు సహకారం అందించాలని మంద శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు చెన్నూరి సాయికుమార్, కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజ్, భానుప్రసాద్, మణిదీప్, రాజ్‌కుమార్, సాయి, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా హార్టికల్చర్‌లో 'పచ్చదనం' మాటున లెక్కల గుట్టు!

మొక్కల కొనుగోళ్ల నుంచి పనుల చెల్లింపుల వరకు..
ప్రతి అడుగుపై అనుమానాలు!
రూ.47.75 లక్షల ఖర్చుకు లెక్కలేవి? క్షేత్రస్థాయిలో మొక్కల పరిస్థితి ఏమిటి?
267 పనుల కేటాయింపుల్లో పారదర్శకత ఎక్కడ? టెండర్ల ప్రక్రియపై ఆరా!
టెండర్లు లేని పనులకు అనుమతులున్నాయా? బిల్లుల చెల్లింపులపై పరిశీలన ఏదీ?
23 మంది శాశ్వత సిబ్బంది.. 164 మంది బేటా సోర్సింగ్ సిబ్బంది.. విధుల నిర్వహణపై సందేహాలు!
ప్రజాధనం వినియోగంపై సమగ్ర ఆడిట్ జరగాలి.. రికార్డులతో అధికారులు సమాధానం చెప్పాలి!

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

నగరానికి పచ్చదనం తెచ్చే విభాగంలో లెక్కల పారదర్శకత ఉందా? ప్రజాధనం ఖర్చవుతున్న తీరుపై పర్యవేక్షణ ఎక్కడ? గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగానికి సంబంధించిన కొన్ని గణాంకాలు ఇప్పుడు చర్చకు దారితీస్తున్నాయి. మొక్కల కొనుగోళ్లకు రూ. 47.75 లక్షలు.. మొత్తం 267 పనులు.. వాటిలో 32 పనులకే టెండర్లు నిర్వహించినట్లు పేర్కొంటున్న వివరాలు.. మరోవైపు 23 మంది శాశ్వత సిబ్బందితో పాటు 164 మంది బేటా సోర్సింగ్ సిబ్బంది అంశం.. ఇవన్నీ కలిపి పలు ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. ఇది కేవలం మొక్కల కొనుగోళ్ల వ్యవహారమేనా? లేక పనుల కేటాయింపు, చెల్లింపులు, సిబ్బంది నిర్వహణ వరకు సమగ్రంగా పరిశీలించాల్సిన అంశాలు ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఊహాగానాల్లో కాదు.. అధికారిక రికార్డుల్లోనే దొరకాలి.

మొక్కల కొనుగోళ్లకు రూ. 47.75 లక్షలు.. క్షేత్రస్థాయిలో ఫలితం ఎంత?

నగరంలో పచ్చదనం పెంపు, పార్కుల అభివృద్ధి, రహదారుల వెంట మొక్కల పెంపకం కోసం నిధులు ఖర్చు చేయడం అవసరమే. అయితే, ఖర్చు చేసిన నిధులకు అనుగుణంగా ఫలితం కనిపిస్తున్నదా అన్నదే అసలు ప్రశ్న. రూ. 47.75 లక్షలతో ఎన్ని మొక్కలు కొనుగోలు చేశారు? ఏ సరఫరాదారుల నుంచి కొనుగోలు చేశారు? ఒక్కో మొక్క ధర ఎంత? ఎక్కడెక్కడ నాటారు? వాటి సంరక్షణకు ఎంత ఖర్చు చేశారు? ప్రస్తుతం ఎన్ని మొక్కలు మనుగడలో ఉన్నాయి? ఈ వివరాలకు సమాధానం చెప్పగలిగేది కొనుగోలు బిల్లులు, సరఫరా పత్రాలు, స్టాక్ రిజిస్టర్లు, మొక్కలు నాటిన ప్రాంతాల జాబితాలు, నిర్వహణ రికార్డులే. కాగితాలపై కొనుగోళ్లు నమోదవడం ఒకటైతే.. క్షేత్రస్థాయిలో పచ్చదనం పెరగడం మరొకటి. రెండింటి మధ్య సంబంధాన్ని అధికారులు స్పష్టం చేయాలి.

267 పనుల్లో 32కే టెండర్లు.. మిగిలిన పనుల కేటాయింపు ఎలా?

హార్టికల్చర్ విభాగంలో 267 పనులకు సంబంధించి, 32 పనులకే టెండర్లు నిర్వహించినట్లు పేర్కొంటున్న గణాంకాలు కీలకంగా మారాయి. మిగిలిన 235 పనులకు సంబంధించి అనుసరించిన విధానం ఏమిటన్నది ఇప్పుడు పరిశీలించాల్సిన అంశం. ఆ పనులకు పరిపాలనా అనుమతులు ఉన్నాయా? అంచనా వ్యయం ఎంత? పనులు ఎవరికి అప్పగించారు? వర్క్ ఆర్డర్లు జారీ చేశారా? పనులు పూర్తయినట్లు ఎవరు ధ్రువీకరించారు? చెల్లింపులకు ముందు నాణ్యతను పరిశీలించారా? టెండర్లు నిర్వహించని ప్రతి పనినీ అక్రమంగా పరిగణించలేం. కొన్ని పనులకు నిబంధనల ప్రకారం మినహాయింపులు ఉండవచ్చు. అయితే, ఏ పని ఏ నిబంధన కింద చేపట్టారు? మినహాయింపు ఉంటే దానికి అనుమతి ఎవరిచ్చారు? అనే వివరాలు రికార్డుల్లో ఉండాలి. ఈ పత్రాల పరిశీలన ద్వారానే అనుమానాలకు సమాధానం లభిస్తుంది.

బిల్లులు చెల్లించారు.. పనులు పూర్తయ్యాయా?

పనుల కేటాయింపుల తర్వాత జరిగే చెల్లింపులే మరో కీలక దశ. 235 పనులకు సంబంధించి బిల్లులు సమర్పించారా? ఎంత మొత్తం చెల్లించారు? కొలతల పుస్తకాల్లో నమోదైన వివరాలు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులు ఒకేలా ఉన్నాయా? ఒకే తరహా పనులకు వేర్వేరు అంచనాలు రూపొందించారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే బిల్లులు, కొలతల పుస్తకాలు, వర్క్ ఆర్డర్లు, చెల్లింపు ఉత్తర్వులు, పనుల పూర్తిస్థాయి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలి. ఆడిట్ నివేదికల్లో అభ్యంతరాలు నమోదైతే వాటిపై తీసుకున్న చర్యలను కూడా వెల్లడించాలి. ప్రజాధనం ఖర్చు చేసినప్పుడు లెక్కలు స్పష్టంగా ఉండాలి. రికార్డులు పారదర్శకంగా అందుబాటులో ఉంటే అనుమానాలకు తావుండదు. లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిదిద్దే అవకాశం కూడా ఉంటుంది.

23 మంది శాశ్వత సిబ్బంది.. 164 మంది బేటా సోర్సింగ్ సిబ్బంది!

హార్టికల్చర్ విభాగంలో 23 మంది శాశ్వత సిబ్బందితో పాటు 164 మంది బేటా సోర్సింగ్ సిబ్బంది వివరాలు కూడా సమీక్షకు రావాల్సి ఉంది. వీరిని ఏ పనుల కోసం నియమించారు? విధుల కేటాయింపు ఎలా జరిగింది? హాజరు ఎవరు నమోదు చేస్తున్నారు? వేతనాలు ఏ ప్రాతిపదికన చెల్లిస్తున్నారు? క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు ఎవరు? సిబ్బంది సంఖ్య ఎక్కువగా ఉందనే కారణంతోనే అక్రమాలు జరిగాయని చెప్పలేం. కానీ నియామక ఒప్పందాలు, హాజరు పట్టికలు, వేతనాల రికార్డులు, విధుల వివరాలను సరిపోల్చి పరిశీలించడం అవసరం. రికార్డుల్లో నమోదైన సిబ్బంది నిజంగా విధులు నిర్వహిస్తున్నారా? వారికి అప్పగించిన పనులు పూర్తవుతున్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాలి.

ఆడిట్ రికార్డులు బయటపెడితేనే అసలు చిత్రం!

మొక్కల కొనుగోళ్లు, పనుల కేటాయింపులు, చెల్లింపులు, సిబ్బంది నిర్వహణ.. ఈ నాలుగు అంశాలపై సమగ్ర పరిశీలన జరిగితేనే హార్టికల్చర్ విభాగం పనితీరుపై స్పష్టమైన అంచనా వేయవచ్చు. రూ. 47.75 లక్షల కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు, 267 పనుల పూర్తి జాబితా, టెండర్ల వివరాలు, మిగిలిన పనుల అనుమతులు, చెల్లింపుల రికార్డులు, ఆడిట్ నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అవసరమైతే సంబంధిత విభాగాల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ నిర్వహించాలి.

జై భీమ్ న్యూస్ ప్రశ్నిస్తోంది.. సమాధానాలు చెప్పాల్సింది ఎవరు?

నగరానికి పచ్చదనం అందించేందుకు కేటాయించిన నిధులు లక్ష్యానికి అనుగుణంగా వినియోగించబడ్డాయా? టెండర్లు, పనుల కేటాయింపులు, చెల్లింపుల్లో నిబంధనలు పాటించారా? బేటా సోర్సింగ్ సిబ్బంది విధులు, వేతనాల చెల్లింపులు పారదర్శకంగా జరుగుతున్నాయా? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు రికార్డులతో కూడిన వివరణ ఇవ్వాలి. ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయడం సరైంది కాదు. అదే సమయంలో ప్రజాధనం వినియోగంపై ప్రశ్నలు లేవనెత్తినప్పుడు వాటికి సమాధానాలు ఇవ్వడం కూడా అధికారుల బాధ్యత. పచ్చదనం పేరుతో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉండాలి.. చేపట్టిన ప్రతి పనికి ఆధారం ఉండాలి.. ప్రజాధనంపై ప్రజలకు స్పష్టత ఉండాలి. హార్టికల్చర్ విభాగానికి సంబంధించిన రికార్డులు, ఆడిట్ నివేదికలు వెలుగులోకి వస్తేనే ఈ వ్యవహారంపై నెలకొన్న సందేహాలకు తెరపడుతుంది.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా లక్షిత వర్గాలకే వినియోగించాలి
అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి
ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు.. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ
అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దిశానిర్దేశం

హైదరాబాద్, అక్టోబరు 29 (జై భీమ్ న్యూస్)

ఎస్సీ, ఎస్టీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన ప్రత్యేక అభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇరువురు మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నిర్దేశిత లక్ష్యాలకు మాత్రమే వినియోగించేలా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం వ్యవసాయం, ఇంధనం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక తదితర శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

నిధులు దారి మళ్లకుండా పకడ్బందీ చర్యలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గత ప్రభుత్వాల మాదిరిగా ఇతర అవసరాలకు మళ్లించే పరిస్థితి ఇకపై ఉండకూడదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేసినట్లు సమావేశంలో అధికారులు, సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన నిధులను లక్షిత వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలనే స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సబ్‌ప్లాన్ కింద కేటాయించిన ప్రతి రూపాయి ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా శాఖల వారీగా వ్యయం, లబ్ధిదారుల వివరాలు, భౌతిక పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. నిధుల వినియోగంలో జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రయోజనాలను సమగ్రంగా నమోదు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. భూమి యాజమాన్యం ఆధారంగా అమలవుతున్న పథకాల వల్ల సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో ఏర్పడుతున్న వ్యత్యాసాలను గుర్తించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి, పథకాల వారీగా లబ్ధిదారుల పేర్లు, గ్రామాలు, సామాజిక వర్గం, అందిన ప్రయోజనాల వివరాలతో డిజిటల్ రికార్డు రూపొందించాలని సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించిన ప్రయోజనాలను స్పష్టమైన గణాంకాలతో వెల్లడించాలని అన్నారు.

1,300 ఎకరాల ఖాళీ భూమిపై దృష్టి

జిల్లా కలెక్టర్ల నుంచి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో సుమారు 1,300 ఎకరాల మేర ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ఈ భూమిని అవసరాలకు అనుగుణంగా వినియోగించే అవకాశాలను పరిశీలించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు అవసరమైన అనుమతులు, తదుపరి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. గృహ స్థలాలు లేని అర్హులైన కుటుంబాలకు స్థలాలు సమకూర్చేందుకు అవసరమైన చోట భూసేకరణ ప్రతిపాదనలను పరిశీలించాలని తెలిపారు.

ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు

ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. విద్యుత్ సదుపాయాలు లేని ఆవాసాలను గుర్తించి విద్యుత్ లైన్లు, వైరింగ్, స్తంభాల ఏర్పాటు తదితర పనులను చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్లు, శ్మశానవాటికలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని భట్టి విక్రమార్క సూచించారు. స్థానిక అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, వివిధ శాఖల సమన్వయంతో పనులను చేపట్టాలని ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు మొబైల్ వైద్య యూనిట్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సేవలు అందే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, విద్యుత్, గృహ వసతి, వైద్యం, సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా లక్షిత వర్గాల జీవన ప్రమాణాలను పెంచేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, సందీప్‌కుమార్ సుల్తానియా, సురేంద్రమోహన్, సిక్తా పట్నాయక్, క్రిస్టినా, విజయేంద్రబోయి, గోపి, గుగులోతు రవి నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులను ప్రశ్నించండి.. వివక్షను ఎదిరించండి

మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి: డిజి చారు సిన్హా

హైద్రాబాద్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని మహిళా భద్రతా విభాగం డిజి చారు సిన్హా అన్నారు. వేధింపులు, వివక్ష వంటి అనుచిత ప్రవర్తనను గుర్తించి ప్రశ్నించే ధైర్యాన్ని యువత అలవరచుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గురువారం 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల శిక్షకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డాక్టర్ కుమార్ మొలుగారం, డిజి చారు సిన్హా, మహిళా భద్రతా విభాగం శిక్షణ, కంటెంట్ అభివృద్ధి విభాగం అధిపతి ఆసియా షెర్వాణి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజి చారు సిన్హా మాట్లాడుతూ మహిళల భద్రతకు చట్టాల అమలు ఒక్కటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానం, సామాజిక దృక్పథం, రోజువారీ ప్రవర్తనలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువకులు మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలని, లింగ వివక్ష, వేధింపులను ప్రోత్సహించే ధోరణులను వ్యతిరేకించాలని సూచించారు. పరస్పర గౌరవం, సమ్మతి, వ్యక్తిగత హద్దులు, సమానత్వంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఉపకులపతి కుమార్ మొలుగారం అన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 40 శాతం మంది అధ్యాపకులు మహిళలేనని తెలిపారు. 1,500 మంది మహిళలు నివసించేలా ప్రత్యేక బహుళ అంతస్తుల వసతి గృహాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో నాలుగు బ్యాచ్‌లుగా 250 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందిన వారు తమ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తద్వారా వచ్చే ఆరు నెలల్లో 2,000 మందికి పైగా అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. శిక్షణలో చురుగ్గా వినడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, సమర్థంగా మాట్లాడటం, క్లిష్టమైన అంశాలపై చర్చలు నిర్వహించడం వంటి నైపుణ్యాలను నేర్పించనున్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందంగా పనిచేసే సామర్థ్యం, సమస్యలను విశ్లేషించే నైపుణ్యాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సమానత్వం, పరస్పర సమ్మతిపై అవగాహనను కార్యాచరణగా మార్చి సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేయడమే 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డిజి చారు సిన్హా పేర్కొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

ఏఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి

హన్మకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. హన్మకొండ రాంనగర్‌లోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోని వివిధ సామాజిక వర్గాల జనాభా, వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి రావాలంటే కులగణన అవసరమని ఉపేందర్ రెడ్డి అన్నారు. వివిధ కులాల జనాభా ఎంత ఉంది, విద్య, ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక వనరులు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో ఆయా వర్గాల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి విశ్వసనీయమైన గణాంకాలు అవసరమని పేర్కొన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కింపు మాత్రమే కాదని, సామాజిక అసమానతలను గుర్తించి వాటిని తొలగించేందుకు అవసరమైన విధానాలను రూపొందించడానికి ఇది కీలకమైన సాధనమని అన్నారు. కులగణన ద్వారా లభించే గణాంకాల ఆధారంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఇతర సామాజిక వర్గాల అభ్యున్నతికి తగిన విధానాలను రూపొందించాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంతో పాటు అభివృద్ధి ఫలాలు సమానంగా అందించేందుకు కులగణన దోహదపడుతుందని అన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులాలవారీగా జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, భారత్ బచావో రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ రాజా మమ్మద్, భారత్ బచావో జిల్లా చైర్మన్ దొమ్మటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాస్ సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు రాజేష్ నాయక్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, జ్యోతిరావు పూలే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఏఐసీటీయూ అధ్యక్షుడు మంద బద్రయ్య, కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, బీఎల్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓదయ్య, కునూరు వెంకటేశ్వర్లు, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పీసీపీఎన్‌డీటీ కమిటీ సమావేశం వాయిదా

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం నిర్వహించిన పీసీపీఎన్‌డీటీ కమిటీ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడంతో పాటు స్కానింగ్ కేంద్రాల్లో పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ, స్కానింగ్ కేంద్రాల పర్యవేక్షణ, చట్ట నిబంధనల ఉల్లంఘనలను నిరోధించడం వంటి అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజి రెడ్డి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, మామునూర్ ఏసీపీ వెంకటేష్, ఎస్జీవో మండల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో రోడ్డు ప్రమాదం..

డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు అడ్డంగా పడిపోయిన కర్రల లారీ

తిరువూరు : లక్ష్మీపురం గ్రామంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న కర్రల లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది.

ఇద్దరు కూతుళ్లతో తల్లి ఆత్మహత్య

మెదక్ : పిల్లల్ని పెంచే స్థోమత లేక ఒక తల్లి తన ఇద్దరు కూతుళ్లతో తల్లి ఆత్మహత్య చేసుకుంది. మెదక్ జిల్లా ఏడుపాయల సమీపంలోని మంజీరా నదిలో తల్లి, ఇద్దరు చిన్నారులు దూకారు. మృతులు మాల్కాపూర్కు చెందిన సరిత (27), కుమార్తెలు వైష్ణవి (7), శాన్విక (6). సరిత భర్త కొన్నేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. అప్పటి నుంచి కూలి పనులు చేసుకుంటూ సరిత జీవనం కొనసాగిస్తోంది. పిల్లల పోషణ భారంగా మారడంతో తీవ్ర మనస్తాపం చెందిందని సమాచారం. నదిలో దూకే ముందు తన తండ్రికి ఫోన్ చేసి తన ఆవేదనను తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు ప్రారంభించారు.

కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ డ్రైవ్‌లో 40 మంది విద్యార్థుల ఎంపిక

వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

కాకతీయ యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో హైదరాబాద్‌కు చెందిన డిజిటిడ్ సంస్థ 40 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపస్ డ్రైవ్‌కు సుమారు 90 మంది విద్యార్థులు హాజరై ఇంటర్వ్యూలకు పాల్గొన్నారు. ఇంటర్వ్యూల అనంతరం 40 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ హెచ్ఆర్ మేనేజర్ హిర. ప్రసాద్, ట్రైనర్ హెడ్ సాగర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్ర రాజు గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్లేస్‌మెంట్ సెల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు విద్యార్హతలతో పాటు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ సంస్థలను యూనివర్సిటీకి ఆహ్వానిస్తూ క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించిన డిజిటిడ్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్లకు, డ్రైవ్ నిర్వహణకు సహకరించిన నిర్మ ఆర్గనైజేషన్ వరంగల్ సెంట్రల్ మేనేజర్ రాఘవ, ప్లేస్‌మెంట్ అధికారి తీగల శ్రీకాంత్‌లకు డా. చిర్ర రాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

కరువును ఎదుర్కొనేందుకు అఖిలపక్ష సూచనల మేరకు చర్యలు

హైద్రాబాద్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అఖిలపక్ష నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రకృతి విపత్తు కారణంగా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం సానుకూల, నిర్మాణాత్మక దృక్పథంతో చర్యలు చేపడుతుందని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, కరువు పరిస్థితులు, ప్రజలు, రైతులపై వాటి ప్రభావం తదితర అంశాలపై చర్చించారు. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగునీటికి విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, కరువు నివారణకు ముందస్తు చర్యలు వంటి కీలక అంశాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుంచి ప్రభుత్వం సూచనలు స్వీకరించింది. అంతర్రాష్ట్ర నదీజలాల అంశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలతో పాటు రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అఖిలపక్ష సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేసిన ఆందోళనలు, సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా ఆలకించిందని తెలిపారు. తదుపరి కార్యాచరణ రూపొందించే సమయంలో వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్న రాజకీయ పార్టీల నాయకులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ప్రకృతి విపత్తు కారణంగా ఎదురవుతున్న సవాళ్లను నిర్మాణాత్మకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు, ఎల్‌నినో నోడల్ అధికారి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరై కరువు పరిస్థితులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన అరూరి...

ఐనవోలు : (జై భీమ్ న్యూస్)

ఐనవోలు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్- ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ మసూద్,ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘు వంశీ,మండల పార్టీ అధ్యక్షులు తంపుల మోహన్, సర్పంచ్ షేక్ ఉస్మాన్ ఆలీ,మాజీ టెంపుల్ చైర్మన్ మునిగాల సమ్మయ్య, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, మాజీ ఉప సర్పంచ్ సతీష్,పొన్నాల రాజు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ తండ వెంకన్న,గ్రామ అధ్యక్షులు కుమార్,చింత అశోక్,కొత్తూరి రాజు,మారుపట్ల నరేష్,కాటబోయిన అశోక్,సాయి గౌడ్,దుపెల్లి రాజు,కొత్తూరి జాన్సన్,అలుగునూరి రవి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

ముంపు ప్రాంతాల ప్రజలను అన్ని విధాలా ఆదుకోవాలి: సీపీఎం

తుఫానులో సేవలందించిన కాంట్రాక్ట్ కార్మికులకు నెల జీతం బోనస్‌గా ఇవ్వాలి

కాకినాడ, అక్టోబర్ 29(జై భీమ్ న్యూస్)

తుఫాను, భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. కాకినాడ నగరంలోని గోలీలపేట, ఏటిమొగ, ముత్తానగర్ ప్రాంతాల్లో సీపీఎం బృందం గురువారం పర్యటించి ముంపు బాధితులను పరామర్శించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, సీహెచ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ముంపు నుంచి ప్రజలు బయటపడినా ఇళ్లలోని బట్టలు, విద్యుత్ పరికరాలు, గృహోపకరణాలు, ఇతర వస్తువులు పూర్తిగా తడిసి పాడైపోయాయని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన కుటుంబాలను గుర్తించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. బాధితుల జీవన పరిస్థితులు మెరుగుపడే వరకు ఆహారం, వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తుఫాను పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు, నీట మునిగిన కుటుంబాలను క్షేత్రస్థాయిలో గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలన్నారు. కాకినాడ నగరంలో డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే ప్రక్షాళన చేయాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో చిన్నపాటి వర్షానికే నగరం నీట మునుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని అన్నారు. ముంపు ప్రాంతాల్లో వెంటనే బ్లీచింగ్, శానిటేషన్ చర్యలు చేపట్టి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. తుఫాను సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో విద్యుత్ శాఖ, మున్సిపాలిటీలో పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికుల సేవలు అభినందనీయమని తెలిపారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తుఫాను సమయంలో అందించిన సేవలకు గుర్తింపుగా ఒక నెల జీతాన్ని బోనస్‌గా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కాకినాడ నగర నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, మలకా వెంకటరమణ, హరినాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు ఎంతో కీలకం

సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్

అమరావతి, అక్టోబర్ 2 (జై భీమ్ న్యూస్)

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును స్వేచ్ఛగా, బాధ్యతగా వినియోగించుకోవాలని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు రెండు చేతులు జోడించి ఇంటింటికీ తిరుగుతూ తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని, తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతుంటారని తెలిపారు. ఎండ, వాన, ఉరుములు, మెరుపులు వంటి వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు, వారి అనుచరులు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తారని అన్నారు. ప్రజల మద్దతు కోసం అభ్యర్థులు వివిధ హామీలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో వారి ముందుకు వస్తారని తెలిపారు. తమను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటామని, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీలు ఇస్తుంటారని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో పోటీ తీవ్రంగా ఉంటుందని డా. ఇమ్మానుయేల్ అన్నారు. ఎన్నికల్లో ఒక్కోసారి ఒక్క ఓటు తేడాతోనే గెలుపోటములు నిర్ణయించబడే పరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఓటర్లు తమ ఓటును నిర్లక్ష్యం చేయకుండా, అభ్యర్థుల సామర్థ్యం, ప్రజా సేవ పట్ల వారి నిబద్ధత, వారి విధానాలు ప్రజల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించి ఓటు వేయాలని సూచించారు. ఓటు అనేది కేవలం ఎన్నికల ప్రక్రియలో ఒక గుర్తు కాదని, ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ప్రజాస్వామ్య హక్కు అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఓటరు తన ఓటు విలువను గుర్తించి బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలను బెదిరించడం, భయపెట్టడం, ప్రలోభాలకు గురిచేయడం, ఓట్ల కోసం డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు అందించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని డా. ఇమ్మానుయేల్ అన్నారు. అదేవిధంగా ఎన్నికలను ప్రభావితం చేసే బెట్టింగ్‌లకు కూడా దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన అభ్యర్థిని స్వేచ్ఛగా ఎన్నుకునే వాతావరణం ఉండాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి అత్యంత అవసరమని ఆయన అన్నారు. ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పెరిగేలా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఇతరులను కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజలు వేసే ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని, ప్రజల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన హక్కు ఓటు హక్కేనని డా. మేడపాటి ఇమ్మానుయేల్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా అభ్యర్థుల పనితీరు, ప్రజా ప్రయోజనాలు, భవిష్యత్ విధానాలను పరిగణనలోకి తీసుకుని ఆలోచించి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని కోరారు.

భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

ఎల్కతుర్తి, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)



భూభారతికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, భూదాన్ భూముల వివరాలు, సర్టిఫికెట్ల జారీ, ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, వాటి పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కారణం లేకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని, పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఎన్. రవి సూచించారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సేవలు అందించాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రోహిత్ నేత, నాయబ్ తహసీల్దార్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాగారంలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

హసన్‌పర్తి, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హోమియోపతి వైద్య సేవల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ ఆధ్వర్యంలో వికాస తరంగిణి సంస్థ సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధులపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. హోమియోపతి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య సేవలు కూడా అందించారు. గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి, కుటుంబ ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆరోగ్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువస్తున్న వికాస తరంగిణి సంస్థ కృషిని ఆమె అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన వైద్యులు, సంస్థ ప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనా వాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరు యువకులు అరెస్ట్

హసన్‌పర్తి, అక్టోబర్ 29(జై భీమ్ క్రైమ్ న్యూస్)

హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి సేవించేందుకు వచ్చిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 30 గ్రాముల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో వంగపహాడ్ ఓఆర్ఆర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వంగపహాడ్ వైపు నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా, సిబ్బంది వారిని పట్టుకున్నారు. వారిని విచారించగా కరీమాబాద్‌కు చెందిన సయ్యద్ ముస్తఫా (30), మాచర్ల శివ అలియాస్ వంశీ (25)గా గుర్తించారు. వారి వద్ద ఉన్న తెల్లటి కవర్‌ను తనిఖీ చేయగా 30 గ్రాముల గంజాయి లభించింది. విచారణలో ఇద్దరూ చెరో రూ.500 చొప్పున రూ.1,000 కలిపి అక్టోబర్ 28న వరంగల్‌లో 30 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసినట్లు, దానిని సేవించేందుకు వంగపహాడ్ వైపు వచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ.1,500 విలువైన 30 గ్రాముల గంజాయితో పాటు గంజాయి కొనుగోలు లావాదేవీలకు ఉపయోగించినట్లు పేర్కొన్న రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో సయ్యద్ ముస్తఫాకు చెందిన రెడ్‌మీ ఏ1 ప్లస్, మాచర్ల శివకు చెందిన ఒప్పో ఏ3ఎస్ ఫోన్లు ఉన్నాయి. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వారిని తదుపరి విచారణ నిమిత్తం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై డీఎంహెచ్ఓ సమీక్ష

హన్మకొండ, అక్టోబర్ 29(జై భీమ్ న్యూస్)

జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేలా వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య సేవల్లో భాగంగా గర్భిణీలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని ఆదేశించారు. సాధారణ టీకాల కార్యక్రమంలో అర్హులైన చిన్నారులు, గర్భిణీలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం 100 శాతం టీకాలు అందించాలని తెలిపారు. టీకాలు తీసుకోని పిల్లలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించి, చికిత్స పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ తదితర వ్యాధులకు అర్హులైన వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులు ఉన్నట్లు గుర్తించిన వారికి తగిన చికిత్స అందిస్తూ క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించారు. కుష్టువ్యాధి కేసుల గుర్తింపునకు నిర్వహిస్తున్న ఎల్‌సీడీసీ సర్వేను నాణ్యతతో నిర్వహించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఇంటింటి సర్వే ద్వారా అనుమానిత కేసులను గుర్తించి, అవసరమైన నిర్ధారణ పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల క్షేత్రస్థాయి పనితీరును వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రికార్డులు, ఆన్‌లైన్ నమోదులను సక్రమంగా నిర్వహించాలని డాక్టర్ అప్పయ్య సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మురళి, డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, మాస్ మీడియా అధికారి ప్రసాద్, సూపర్‌వైజర్లు పద్మజ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.